17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 23 జూలై 2024 | పేజీలు 10

### పిటీషనర్ల సమస్యలను చట్ట పరిధిలో

# త్వరితగతిన పరిష్కారం చూపడమే లక్ష్యం

- జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ
- జిల్లా పోలీసు కార్యాలయం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 109 పిటీషన్లు
- నడవలేని స్థితిలో ఆటోలో వచ్చిన ఓ పిటీషనర్ వద్దకే వెళ్లి ఫిర్యాదు స్వీకరించిన జిల్లా ఎస్పీ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**
పిటీషనర్ల సమస్యలను చట్ట పరిధిలో త్వరితగతిన పరిష్కారం చూపడమే మా లక్ష్యమని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సెల్ సిస్టం ( ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ) ద్వారా ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా కృషి చేస్తామన్నారు. స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు నిర్వహించిన " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు ప్రజల నుండీ మిగతా 3లో

# డిసిఓపై కలెక్టర్ ఆగ్రహం



- సత్యసాయి జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వెళ్లని డిసిఒ
- అనుమతి తీసుకోకుండా వెళ్లితే అర్జీదారులకు ఎవరు సమాధానం చెబుతారని జిల్లా కలెక్టర్ మండిపాటు
- అర్జీలు తీసుకోవడానికి వచ్చిన కురుగుంట ప్రిన్సిపాల్‌ను బయటికి వెళ్లిపోమన్న కలెక్టర్

అంబేద్కర్ గురుకులాల పాఠశాలల ఉమ్మడి జిల్లా కన్వీనర్ (డీసీవో) ఏ.మురళీకృష్ణపై జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఫోన్‌లో ఆగ్రహం వ్యక్తం చేశారు.

05

### స్థల సమస్యలను కోర్టులో పరిష్కరించుకోవాలి : జిల్లా ఎస్పీ

05

### అనుమతులు లేకుండానే నిర్వహణ

# జనరలే.. మినరల్!

**మినరల్ వాటర్ పేరుతో కొందరు వ్యాపారులు ప్రజలను నిలు వునా దోచుకుంటున్నారు. నిబంధనలకు నీళ్లు వదిలి ఏమాత్రం ఎలాంటి అనుమ తులు లేకుండానే యథేశ్చగా వాటర్ ప్లాంట్లు నిర్వహిస్తున్నారు. అరకొరకగా శుభ్రం చేసిన నీటినే మినరల్ వాటర్ పేరుతో విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారు.**






- నిబంధనలకు నీళ్లు
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వాటర్ ప్లాంట్లు
- నాణ్యత ప్రమాణాలు పాటించని నిర్వాహకులు
- ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం
- పట్టించుకోని అధికారగణం

**పామిడి, మేజర్ న్యూస్ :**
వేసవికాలం కావడంతో నీటి క్యాన్ల ధరలు ఇష్టారాజ్యంగా పెంచేసి కాసులు దండుకుంటు న్నారు. పట్టణంలో పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లు పుట్టుకొస్తున్నాయి. నీటి శుద్ధి నాణ్యతా ప్రమాణాలను ఏమాత్రం పాటించకుండా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారన్న విమర్శలు మిన్నంటుతున్నాయి. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాలలోనూ వాటర్ ప్లాంట్లు వెలిశాయి. వీటిలో ఒకటి, రెండింటి ఆర్వో ప్లాంట్లకు అరకొర అనుమతులు తప్ప ఏ ఒక్క వాటర్ ప్లాంటుకు సంపూర్ణ అనుమతులు లేవు. నీటి శుద్ధి కూడా అస్తవ్యస్థంగా మారింది. అరకొరకగా శుభ్రం చేసిన నీటినే వాటర్ క్యాన్లలో నిలిపి యథేశ్చగా సరఫరా చేస్తున్నారు. అంతేకాకుండా వాటర్ క్యాన్లను కూడా శుభ్రం చేయకుండా నేరుగా నీటిని నింపి నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారు. నీటిలో ఫ్లోరైడ్ శాతం ఎంత ఉందని పరీక్షలు చేయకుండా ఇష్టానుసారంగా కెమికల్స్ ను కలిపి నీటిని అమ్మి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు.

మిగతా 4లో



### జిల్లా కలెక్టర్

# మరో వినూత్న ఆలోచన

- ఎక్కడాలేని విధంగా కలెక్టరేట్ లో అనంత మమతా నిలయం ప్రారంభం
- పాలిచ్చే తల్లులకు, మహిళలు, మహిళా ఉద్యోగులు విశ్రాంతి తీసుకునేందుకోసం అనంత మమతా నిలయం ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, మేజర్ న్యూస్ :**
అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మరో వినూత్న ఆలోచన చేశారు. సోమవారం రోజు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే పాలిచ్చే తల్లులకు, మహిళలకు, కలెక్టరేట్ లో పనిచేసే మహిళా ఉద్యోగులకు ఉపయోగపడేలా అనంత పురం కలెక్టరేట్లో ప్రత్యేకంగా ఒక గదిని ఏర్పాటు చేశారు. ఆ గదికి అనంత మమతా నిలయం అనే పేరు పెట్టారు. అందులో చిన్నారులు ఆడుకునేలా రకరకాల బొమ్మలను, ఆహ్లాదకరం గా ఉండేలా గోడలపై అందమైన చిత్రాలను చిత్రీకరించారు. ఇంతకుముందు ఎక్కడా లేని విధంగా అనంతపురం జిల్లా కలెక్టరేట్లో అనంత మమతా నిలయం ఏర్పాటు చేయడం గొప్ప విషయంగా నిలిచింది.సోమవారం అనంతపురం కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన అనంత



మమతా నిలయంను జిల్లా కలెక్టర్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ప్రతి సోమవారం రోజు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే పాలిచ్చే తల్లులకు, మహిళలకు, కలెక్టరేట్ లో పనిచేసే మహిళా ఉద్యోగులకు అనంత మమతా నిలయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చిన్నా రులకు సేద తీరేందుకు, మహిళలు విశ్రాంతి తీసుకునేందుకు అనంత మమతా నిలయం ఉపయోగంగా ఉంటుందన్నారు. అనంత మమతా నిలయం గురించి అందరికీ తెలిసేలా సూచిక బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. చిన్నారులు, మహిళలు సేద తీరేందుకు గదిని అందంగా తీర్చిదిద్దడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా హరిత అనంతగా తీర్చిదిద్దడంలో భాగంగా

మిగతా 2లో



### గ్రామస్తులు

# రైతుల్లో ఆనందం

### కణేకల్ గంగళపురం వంతెన పనులు పూర్తికానున్నాయి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ గంగళపురము వంతెన పనులు శరవేగంగా పనులు పూర్తి కానున్నాయి. రాయదుర్గం తెలుగుదేశం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు కనేకల్ తెలుగుదేశం నాయకులు ఆధ్వర్యంలో పట్టుదలతో తొందరగానే ఈ వంతెన పూర్తి పనులు పూర్తి చేస్తున్నావని కనేకల్ టిడిపి కార్యకర్తలకు తెలిపారు. తెలుగుదేశం వారి సొంత నిధులతోనే ఈ అవుట్ పాల్ రెగ్యులేటర్ నిర్మాణ పనులు తొందరగా ముగిస్తామని టిడిపి కార్యకర్తలు తెలిపారు. ఇది ఇలా ఉండగా

మిగతా 2లో

# స్థలాన్ని సంరక్షించండి



## వామపక్ష పార్టీల డిమాండ్

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని నూతన ఆర్టీసీ బస్టాండ్ సమీపాన ఎంతో విలువైన ప్రభుత్వ భూమి ని సంరక్షించాలని వామపక్ష పార్టీల నాయకులు కే రహీం, అనిమిరెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేధికలో తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నూతన ఆర్టీసీ బస్టాండ్ వద్ద సుమారు 71సెంట్లు ప్రభుత్వ స్థలం ఉందన్నారు. ఆ స్థలం ఆక్రమణకు గురవుతోందన్నారు. సర్వే చేయించి హద్దులు ఏర్పరచి స్వాధీనం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆ స్థలాన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ఉపయోగార్థం వినియోగించాలని వారు కోరారు. అలాగే ఆధార్ కేంద్రంను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా సమితి సభ్యులు కే రహీం, సీపీఎం సీనియర్ నాయకులు అనిమి రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి నాగరాజు, నాయకులు జబ్బార్ బాషా, చౌడప్ప, శ్రీనివాసులు, వెంకటరమణ, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# కోదండరామ చెక్క భజన కళాకారుల ఆవిర్భావ దినోత్సవం..

## ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన నాయకులు దంపెట్ల శివ..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : శ్రీ కోదండ రామ చెక్క భజన కళాకారుల అభివృద్ధి సంఘం ఐదవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జనసేన సీనియర్ నాయకులు శివ హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాకారులు శివాను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కళాకారులు అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని శివ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాకారులకు దంపెట్ల శివ భోజన వసతి ఏర్పాటు చేశారు.

# ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కన్వీనర్‌గా శాంతా రాజ్ ఏకగ్రీవం



కనేకల్లు, మేజర్ న్యూస్ : రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్‌వైఎఫ్) లోకి జిల్లా కన్వీనర్ భీమేష్ ఆధ్వర్యంలో శాంత రాజ్‌ను అనంతపురం జిల్లా కో కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కనేకల్ మండలం బిసిహాస్టల్ లో ఎన్నిక సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన సోమవారం విడుదల చేశారు. శాంత రాజు విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు బావ జలాలతో విద్యార్థి నాయకులకు పని చేశారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో అనేక పదాలు నిర్వహించారు ఈయన పోరాట ప్రతిభను గుర్తించి ఈ పదవి వరించింది. ఈ సందర్భంగా జిల్లా కో కన్వీనర్ శాంత రాజ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో రాయలసీమ విద్యార్థి యువజన సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అలాగే రాయలసీమ ప్రాంతం అత్యధికంగా వెనుకబడినటువంటి ప్రాంతం రాయలసీమ ప్రాంతంలో విద్యార్థులు చదువుకోవడానికి సరైన సదుపాయాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి విద్యార్థుల సమస్యలపై తిరుగులేని రాజీలేని పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ నాయకులు రాజశేఖర్, రాజు, వంశీ,కార్తీక్, మురళి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ మరో వినూత్న ఆలోచన

▸▸ మొదటి పేజీ తరువాయి



అనంత మమతా నిలయం వద్ద జిల్లా కలెక్టర్, డిఆర్ఓ, ఐసిడిఎస్ పిడి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి అమ్మ పేరుతో ఒక మొక్క నాటి, వాటిని సంరక్షించడం కోసం దత్తత ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, శిశు గృహ మేనేజర్ దీప్తి, ఎస్డబ్ల్యూఐడిసి డిఈ రమణారెడ్డి, డివియాట్ కౌన్సిలర్ ఉమా, ఐసిడిఎస్ సూపర్వైజర్లు కొండమ్మ, మధుమాలిని, సిడిపివోలు లలిత, భారతి, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

# అతి సార కేసులు ప్రబలకుండా విద్యార్థులకు అవగాహన



ఉరవకొండ, మేజర్ న్యూస్ : అతిసార కేసులు ప్రబలకుండా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత అలవరచుకోవాలని సి హెచ్ ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి. షఫీ తెలిపారు. స్టాఫ్ దయేరియా కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అతిసార నియంత్రణ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విద్యా బోధకులు ఎస్ఎండి షఫీ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత లో భాగంగా విద్యార్థులు భోజనానికి ముందు, మల విసర్జన తరువాత రెండు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రతివారం గోర్లు కత్తిరించుకోవాలని, వాటిని కొరకడం మంచిది కాదని, గోర్లు కొరకడం వలన మట్టి, సూక్ష్మ క్రిములు శరీరంలో ప్రవేశించి వాంతులు, విరేచనాలు అవుతాయని గుర్తు చేశారు. కాలికి చెప్పులు ధరించాలని, ఆరు బయట మలవిసర్జన చేయరాదని దిశా నిర్దేశం చేశారు. విరేచనాలు అవుతున్న బాధితులు ఓ ఆర్ ఎస్ ద్రావణం ఎలా వాడాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఏఎన్ఎం పద్మావతి, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# శాకంబరేశ్వరునిగా భోగేశ్వరుడు



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని భోగేశ్వరస్వామి ఆలయంలో భోగేశ్వరస్వామి, ప్రసన్న పార్వతీదేవి అమ్మవారు సోమవారం శాకంబరేశ్వరునిగా, శాకంబరేశ్వరిగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడ మాసం మూడవ సోమవారంను పురస్కరించుకొని స్వామి అమ్మవారికి పంచామృతాభిషేకాలు, ఏకవార రుద్రాభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు చేపట్టారు. అనంతరం కూరగాయలు, ఆకుకూరలు, పళ్లతో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణం శివ నామస్మరణలతో మారుమోగింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## 25న జరిగే సర్వసభ్య

# సమావేశం వాయిదా : ఎంపీడీవో గూడెన్న



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల ప్రజా పరిషత్‌లో ఈ నెల 25న జరిగే సాధారణ సర్వసభ్య సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఇన్చార్జి ఎంపీడీవో గూడెన్న తెలిపారు. జీవో నెంబర్ 218 ప్రకారం పార్లమెంటు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు ఈ సమావేశాలు నిర్వహించే రాదని ఉంది కాబట్టి మండల ప్రజా పరిషత్ సాధారణ సమావేశాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. తిరిగి మళ్లీ సమావేశం తేదీని తెలియజేస్తామని ఎంపీడీవో గుడెన్న తెలిపారు.

# గ్రామస్తులు, రైతుల్లో ఆనందం

▸▸ మొదటి పేజీ తరువాయి

సోమవారం రోజున తుంగభద్ర జలాలు విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో రెగ్యులేటర్ వంతెన పనులు అతి తొందరగా పూర్తి చేయుటకు తెలుగుతమ్ముళ్లు ఈ వంతెన పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజు, చంద్రశేఖర్ గుప్తా, బిటి రమేష్ ఆధ్వర్యంలో ఈ వంతు పనులు త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. కొన్ని రోజుల తర్వాత వంతెన పైన కణేకల్ మరియు గంగాళపురం రాకపోకలు ప్రారంభమవుతాయని తెలిపారు.

# వేప చెట్టు నుంచి ఉప్పొంగి వస్తున్న కల్లు



పరిగి, మేజర్ న్యూస్ : మండలంలోని గొర్రిపల్లి గ్రామంలో అంబేద్కర్ కాలనీలో ఇంటి పెరడులోని వేపచెట్టుకు కల్లు పారుతోంది. సహజంగా తాటి, ఈత చెట్లకు కల్లును గీత కార్మికులు గీస్తారు. అయితే ఇక్కడ వేపచెట్టు కాండం నుంచి కొన్ని రోజులుగా ద్రవం కారుతుండడంతో ఇది కల్లు అని ఇది తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, వేపచెట్టుకు కల్లు కారుతున్న వింతను స్థానికులు ఆసక్తిగా పరిశీలించి వెళుతున్నారని గ్రామస్తులు తెలియజేశారు. అనంతరం ట్రాక్టర్స్ అండ్ టింబర్స్ మర్చంట్ యూనియన్ సంజీవరావు మాట్లాడుతూ మన నేలపైనే పుట్టే అరుదైన చెట్టు వేప. ఈ చెట్టు ప్రతి భాగం మానవాళికి ఏదో రకంగా ఉపయోగపడుతోంది అని తెలిపారు.

# విఠోబస్వామికి అశ్వ వాహన సేవ



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీ రంగసుభేఫిర్కా భగవాన్ దాస్ విఠోబస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, హోమాలు, పూర్ణాహుతి చేపట్టారు. మంగళవాయిద్యాల నడుమ భజనలు చేస్తూ ప్రత్యేకంగా అలంకరించిన అశ్వ వాహనంపై విఠోబస్వామి వారిని పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. ఊరేగింపులో పలువురు భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. వసంతోత్సవం జరుపుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# నక్కలపల్లి గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగా రాష్ట్రస్థాయి భజన పోటీలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం రాత్రి రాష్ట్ర స్థాయి భజన పోటీలు నిర్వహించారు. ఈ రాష్ట్రస్థాయి భజన పోటీలలో 16గ్రామ భజన బృందాలకు గెల పొందడం జరిగిందని గెలుపొందిన వారికి బహుమతులు అందించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి బహుమతి శంకరాపురం 25 వేల రూపాయలు, రెండవ బహుమతి గుర్రపాడు 20000 రూపాయలు, మూడవ బహుమతి వెంకటం పల్లి రూ.18,000లు, నాలుగవ బహుమతి నార్పల రూ.16000లు, ఐదవ బహుమతి డోన్ లక్ష్మంపల్లి రూ.14000లు, ఆరవ బహుమతి ఆలమూరు రూ.12000లు, ఏడవ బహుమతి పెట్నేకోట రూ.10000లు 8, 9, 10, 11 బహుమతులు వరుసగా కట్టి కింద పల్లి, ఆలమూరు, హనకన హాల్, దుగ్గ మర్రి, గ్రామాలు గెలుచుకోవడం జరిగింది. 12, 13వ బహుమతులను వన్నె దొడ్డి గోపరాజుపల్లి గ్రామాలు గెలుపొందాయి. 14వ బహుమతి అవులన్న గ్రామం 4000 రూపాయలు, 15వ బహుమతి హుల్లికల్లు 3000 రూపాయలు, 16 బహుమతి మైలారం పల్లి, రూ.2000లు బహుమతి గెలుపొందారు అలాగే ఉత్తమ హార్మోనిస్ట్ భార్గవాచారి, ఉత్తమ గాయకుడు ఈశ్వరయ్య, ఉత్తమ తబలిస్టు గోవర్ధన్ వీరికి ఒక్కొక్కరికి 1000 రూపాయలు ప్రకారం బహుమతులు ఆలయ కమిటీ సభ్యులు అందించడం జరిగింది. రాష్ట్ర స్థాయి భజన పోటీలను తిలకించడానికి మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలువపల్లి సేవాలాల్ దేవాలయంలో చోరీ

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కాలువ పల్లి గ్రామ సమీపంలో ఉన్న సేవాలాల్ ఆలయంలో హుండి పగలగొట్టి చోరీకి పాల్పడడం సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ఘటనపై గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు గ్రామ సమీపంలో గాలింపు చేపట్టారు సాయంత్రం హనిమిరెడ్డిపల్లి గ్రామంలో అనుమానస్పదంగా వ్యక్తి ఉండడంతో అదుపులో తీసుకున్నారు. సదరు వ్యక్తిని విచారించగా ఆలయంలో దొంగలించిన విషయం తెలిపాడు. చోరీకి పాల్పడిన వ్యక్తి ధర్మవరం కేతిరెడ్డి కాలనికి చెందిన షేక్ ఫయాజ్ అని అతనిని అరెస్ట్ చేసి అతని వద్ద హుండి సొమ్ము రూ.3000లు ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. చోరీకి పాల్పడిన వ్యక్తిని విచారించగా కదిరి, శింగనమల, ధర్మవరం టౌన్, ధర్మవరం రూరల్ లో 10 పైగా కేసులు ఉన్నట్లు తెలిసిందని ఎస్ఐ శివ తెలిపారు.



## అవినీతి అధికారి బీసీ వెల్ఫేర్ డిడిని
# సస్పెండ్ చేయండి

**బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలి...**

**గ్రీవెన్స్ లో ఏఐఎస్‌బి, వీఎన్ఐవి, జనసేన విద్యార్థి సంఘం వినతి**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిణి కుష్బూ కొఠారి అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ రెవెన్యూ భవన్లో నిర్వహించిన గ్రీవెన్స్ లో ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి, జనసేన విద్యార్థి విభాగం సిద్దు, విద్యార్థి నిరుద్యోగ ఐక్యవేదిక రాష్ట్ర సివి వినోద్ కుమార్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి అక్రమార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారన్నారు. అవినీతి అక్రమాలు బయటపడకుండా ఉండేందుకు వ్యక్తిగతంగా ఒక వ్యక్తిని నియమించుకొని , అతని ద్వారా వసూళ్ల పర్వానికి తెర లేపారని విమర్శించారు. ఇష్టానుసారంగా డిప్యూటేషన్లు వేయడం, ఎవరైనా మాట వినకపోతే వేధింపులకు పాల్పడడం పరిపాటిగా మారిందన్నారు. గతంలో చిత్తూరు జిల్లాలో డిడిగా పనిచేసిన సమయంలో కూడా అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయని, డిడి కుష్బూ కొఠారి వల్ల బిసి సంక్షేమ శాఖ ఉద్యోగులతో పాటు విద్యార్థులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తక్షణమే డిడి అవినీతిపై విచారణ జరిపి ఆమెను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భాష్యం విద్యాసంస్థల్లో ఎన్నికలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** భాష్యం స్కూల్ జీసస్ నగర్ లో ఎన్నికలు ఘనంగా జరిగాయి. ఈ ఎన్నికలు సార్వత్రిక ఎన్నికల తరహాలో నిర్వహించారు. అనంతపురం జిల్లా జెడ్ఈఓ రవివర్మ పాల్గొని తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఓటు హక్కు కు ఉన్న ప్రాముఖ్యతను మరియు మ్యానిఫెస్టో అంటే ఏమిటి రాజకీయాల్లో యువత యొక్క ప్రాముఖ్యత రాజకీయాల్లోకి యువత రావాల్సిన అవసరం ఉందని కొనియాడారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని తెలిపారు. చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను అలవాటు చేసుకోవాలని రాజకీయాల్లో ప్రవేశం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ,వైస్ ప్రిన్సిపాల్ ,హెచ్ఎం సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ప్రభుత్వ హాస్టళ్లను సందర్శించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్ సందర్శనలో భాగంగా ఆదివారం రాత్రి బెలుగుప్ప మండలంలోని వెంకటాద్రిపల్లి గ్రామం నందు బీసీ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులతో కలసి రాత్రి భోజనం చేస్తూ అక్కడ ఉన్నటువంటి మౌలిక సదుపాయాల సమస్యలు విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం హాస్టల్ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు చందు, నియోజకవర్గం నాయకులు నాని, సిద్దులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



# గుత్తి టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణకు సత్కారం

**–జనసేన, టిడిపి సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంఠ**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం జనసేన, టిడిపి సమన్వయ బాద్యుడు వాసగిరి మణికంఠని వారి ఇంట్లో గుత్తి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారాయణని వాసగిరి మణికంఠ, జనసేన నాయకులు, జనసైనికులు శాలువాతో సత్కరించి జనసేన పార్టీ మూల సిద్ధాంతాల్లో ఒకటైన పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానంలో భాగంగా మొక్కను బహుకరించారు. అనంతరం ఇరువురు నాయకులు మాట్లాడుతూ గుత్తి వాటర్ శాశ్వత సమస్య పరిష్కారానికి చేపడుతున్న, చేపట్టబోయే విషయానికి సంబంధించి మరియు గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ అభివృద్ధి కి సంబంధించి పవన్ కళ్యాణ్ సహకారం ఉండబోతుంది తద్వారా గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని ముఖ్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో సామాన్య ప్రజలందరికీ సంక్షేమ పథకాలు



దక్కేలా చూస్తూ కూటమి విజయానికి కష్టపడిన ఎన్డీఏ నాయకులు అందరికీ సముచిత స్థానం దక్కేలా కృషి చేస్తామని ఇరువురి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత, జనసేన జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, మైనార్టీ నాయకుడు దాదు, జనసేన సీనియర్ నాయకులు ఆటో రామ కృష్ణ, గాజులు రాఘవేంద్ర, కసాపురం నందా, సుబ్బయ్య, కథల వీధి అంజి, సుంకర నాగరాజు, అమర్, లారెన్స్, కృష్ణ, అల్లురవి టిడిపి నాయకులు శ్రీధర్, సూరి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ వాల్మీకి బోయ సంఘం ఉరవకొండ మండల అధ్యక్షుడిగా బసాపురం జనార్ధన్ నియామకం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడమే లక్ష్యంగా , వాల్మీకి జాతి హక్కుల సాధన కోసం వాల్మీకి, బోయ పెద్దలు, యువత, విద్యార్థులను సమన్వయం చేసుకొని, రాజకీయాలకు అతీతంగా పోరాటం సాధిస్తానని ఏపీ వాల్మీకి బోయ ఉరవకొండ మండల అధ్యక్షులు బసాపురం జనార్ధన్ తెలిపారు. ఏపీ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర హై పవర్ కమిటీ వాల్మీకి బోయ సంఘం ఉరవకొండ మండల అధ్యక్షులుగా తనను ఎంపిక చేసినట్లు బసాపురం జనార్ధన్ సోమవారం విలేకరులకు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని విడపనకల్లు మండలం హావలిగి గ్రామం నుంచి తనను ఎంపిక చేయడం పట్ల ఏపీ వాల్మీకి బోయ రాష్ట్ర హై పవర్ కమిటీ ప్రతినిధులకు అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బసాపురం జనార్ధన్ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో వాల్మీకి, బోయలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. భవిష్యత్తు తరాల బాగు కోసం వాల్మీకి, బోయల ఎస్టీ సాధనే లక్ష్యంగా మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్టీ సాధన కోసం పార్లమెంటు, శాసనసభ సభ్యులు సైతం పార్టీలకతీతంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలని బసాపురం జనార్ధన్ విజ్ఞప్తి చేశారు.



## ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలు
# తిరిగి ప్రవేశపెట్టాలి

**అసెంబ్లీ సమావేశాల్లోనే తీర్మానం చేయాలి సాకే హరి**

అనంతపురం విద్య మేజర్ న్యూస్: ఎస్సీ,ఎస్టీలకు లబ్ధి చేకూర్చేలా కొనసాగుతున్న సంక్షేమ పథకాలను అసెంబ్లీ సమావేశాల్లోనే తీర్మానం చేసి ప్రవేశపెట్టాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో గత ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమ పథకాలను తిరిగి ప్రవేశపెట్టాలని కోరుతూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. దళిత,గిరిజనులకు ఆర్థిక అభివృద్ధికి జీవనోపాధిక మూలమైన సంక్షేమ పథకాలను వైకాపా ప్రభుత్వం రద్దు చేయడంతో తీవ్రంగా నష్టపోయామన్నారు. ఎన్ ఎస్ ఎఫ్ డి సి.ఎస్ టి ఎఫ్ డి సి పథకాలకు కేంద్రం నిధులు కేటాయించాలని వీటిని కూడా రద్దుచేసి పాపం మూట కట్టుకుందన్నారు. భూమి కొనుగోలు పథకం,స్వయం ఉపాధి రంగాలు, వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించే నిధులను నవరత్నాలకు మళ్లించి నట్టేట ముంచిందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ పొంది న యువత మోటార్ వాహనాలు ద్వారా ఉపాధి అవకాశాలు పొందేవారని వీరు కూడా రోడ్డును పడ్డారన్నారు. కోటి రూపాయలు విలువ చేసే లీడ్ క్యాప్ భూములు వృధాగా ఉన్నాయని వీటిని వృద్ధిలోకి తీసుకువచ్చి యువతి,యువకులను ఆదుకోవాలన్నారు. ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఎస్సీ ఎస్టీల సంక్షేమ పథకాలకు నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. లేదంటే ఎస్సీ,ఎస్టీలను కలుపుకొని తిరిగి సంక్షేమ పథకాలు పొందడానికి గత ప్రభుత్వంపై ఎలా పోరాటం చేసామో అదే పద్ధతుల్లో ఉద్యమాలు చేయాల్సి వస్తుందన్నారు. సమావేశంలో జేఏసీ నాయకులు శివయ్య, శ్రీరాములు, సుంకన్న, వన్నూరప్ప, రామకృష్ణ, ఓబులేసు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన పరిష్కారం చూపడమే లక్ష్యం

▸▸ మొదటి పేజీ తరువాయి



109 ఫిర్యాదులు వచ్చాయి. ఎస్పీ ప్రజల నుండి పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండి వచ్చిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. కక్కలపల్లి కాలనీకి చెందిన ఓబుళేసు అనే పిటీషనర్ రోడ్డు ప్రమాదానికి గురికావడం వల్ల నడవలేని స్థితిలో ఆటోలో తన సమస్యపై పిటీషన్ అందజేసేందుకు వచ్చాడు. ఇది గమనించిన జిల్లా ఎస్పీ కాన్ఫరెన్స్ హాలు బయట ఆటోలో ఉన్న అతని వద్దకే వెళ్లి ఫిర్యాదు స్వీకరించి తగు చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసులను ఆదేశించారు. మిగితా పిటీషనర్లతో కూడా ఎస్పీ గారు ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్ లు పాల్గొన్నారు.

# ఫిట్స్ వస్తాయని పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య



**హిందూపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చౌలూరు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన నరసింహ మూర్తి కుమార్తె దీపిక (25) అనే యువతి గత కొంతకాలంగా ఫిట్స్ వస్తూ అనారోగ్యంతో బాధ పడుతూ ఉండగా ఇంట్లో వారు పెళ్లి చేయలేదని సమాచారం. ఈ అమ్మాయి గత రాత్రి పురుగుల మందు త్రాగగా అమ్మాయి బంధువులు కర్ణాటక రాష్ట్రం లోని గౌరీబిదనూరు ఆసుపత్రికి తీసుకొని పోగా చికిత్స పొందుతూ మరణించారు. రూరల్ యుపిఎస్ పోలీస్ వారు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.

### కల్తీఆహారంపై చర్యలు తీసుకొని

# కల్తీ చేసే వారిని జిల్లా నుంచి బహిష్కరించాలి

### జిల్లాలో ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేయాలి

**వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో రెస్టారెంట్లు వాటిపై నిఘా కొరవడి కల్తీ ఆహారం వలన వినియోగదారులు, చిన్నపిల్లలు, భక్తులుసైతం అనారోగ్యానికి గురవుతున్నారు. వీటిపై చర్య తీసుకోవాలని వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా అనేక హొటల్లో రెస్టారెంట్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లులలో వివిధ నిషేధిత రసాయనాలు మరియు నిషేధిత ఫుడ్ కలర్లు వాడుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. అంతేగాక ప్రతి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో హాజునో మోటో, టెస్టింగ్ సాల్ట్ వాడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా టేస్టింగ్ సాల్ట్ నిషేధించినప్పటికీ అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలో ఉన్నటువంటి సూపర్ మార్కెట్లో వివిధ రకాల వ్యాపార కేంద్రాలలో ప్రజలకు హాని చేసే రసాయనాలు విచ్చలవిడిగా అమ్ముతున్నారు. వీటిని కొనుగోలు చేసి రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ప్రజల ఆరోగ్యానికి హాని చేకూరే విధంగా వ్యవహరిస్తున్నప్పటికీ ఆరోగ్యశాఖ తమకేమీ పట్టనట్లు కేవలము తనిఖీల పేరుతో వారికి జరిమానా తప్ప శిక్షలు విధించిన దాఖలాలు లేవు. కావున జిల్లా కలెక్టర్లు టెస్టింగ్ సాల్ట్, నిషేధిత రంగులు నిషేధిత ఆహార పదార్థాలను జిల్లా నుండి లేకుండా చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా కల్తీ చేసే వారిపై పిడి యాక్ట్ అమలుచేసి జిల్లా బహిష్కరణ చేయాలని వినియోగదారుల సంఘాల సమాఖ్య నుండి మిమ్మల్ని కోరుతున్నాం. అంతేకాక జిల్లా లో ఆహార పరిశోధన కేంద్రం ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదికను

# మరింత బలోపేతం చేయాలి

**- సమస్యలను పద్ధతిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఎస్డీసి శిరీష, నగర ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డీఆర్డీఏ పిడి ఓబులమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 534 అర్జీలను స్వీకరించడం జరిగింది. అక్కడికక్కడే జిల్లా అధికారులతో మాట్లాడి అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. ఇందులో వచ్చిన సమస్యలను పద్ధతిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంతకు ముందు వారంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 380 అర్జీలు రాగా, అందులో 163 అర్జీలు రెవెన్యూ సమస్యలపై వచ్చాయని, వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రూరల్ డెవలప్మెంట్ కింద 48 అర్జీలు పెన్షన్ల కోసం వచ్చాయని, ఎస్ఓపి ప్రకారం ఎంపీడీవోలకు దరఖాస్తు చేసుకుంటే అక్కడే అర్జీలకు పరిష్కారం అందించాలన్నారు. పోలీస్ శాఖ నుంచి 13 అర్జీలు రావడం జరిగిందని, ఆయా శాఖల పరిధిలో అధికారులు పనులు పక్కాగా చేయాలని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అర్జీలు తగ్గేలా చూడాలన్నారు. జిల్లాలోని నార్పల, బుక్కరాయసముద్రం, అనంతపురం అర్బన్, రూరల్, కళ్యాణదుర్గం, బెలుగుప్ప మండలాల నుంచి ఎక్కువ అర్జీలు వస్తున్నాయని, సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు అధికారులు అంతా దృష్టి పెట్టి పని చేయాలన్నారు. విద్యాశాఖ పరిధిలో 1,037 పాఠశాలల్లో 10,557 విద్యార్థులు ఉండగా, ఈనెల 20వ తేదీన 169 మంది పాఠశాలకు హాజరు కాలేదని, విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా అధికారులు నిత్యం మానిటర్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్డిసి శిరీష, డీపీఓ ప్రభాకర్ రావు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజారావు, సిపిఓ అశోక్ కుమార్, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, ఎస్డీసి కరుణకుమారి, సివిల్ సప్లయి డిఎం రమేష్ రెడ్డి, డీఆర్డీఏ పిడి ఓబులమ్మ, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డైరీ డిడి ప్రభాకర్ రెడ్డి, ఆర్అండ్బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, డిటిసి వీర్రాజు, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, పిఆర్ ఎస్ఈ ప్రసాద్, మార్కెటింగ్ ఏడీ చౌదరి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### తలనీలాలు, కొబ్బరి చిప్పల సేకరణ

# బహిరంగ వేలం వాయిదా

### టెంకాయల వేలం రూ.23లక్షల65వేలకు ఖరారు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పెన్నోహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఒక ఏడాది పాటు టెంకాయలను అమ్ముకోవడానికి బహిరంగ వేలం నిర్వహించగా గుంతకల్లుకు చెందిన రంగనాయకులు రూ.23లక్షల65వేలకు వేలం పాటను దక్కించుకున్నట్లు ఆలయ అధికారి కే విజయ్ కుమార్ వెల్లడించారు. సోమవారం ఉరవకొండ డివిజన్ ఇన్స్పెక్టర్ కే. రాణి పర్యవేక్షణలో ఆలయ అధికారి కే. విజయ్ కుమార్ ఆలయానికి ఆదాయాన్ని సమకూర్చే వనరులకు బహిరంగ వేలం నిర్వహించారు. టెంకాయలు అమ్ముకునేందుకు వేలం నిర్వహించగా 26 మంది పాట దారులు పాల్గొన్నారు. గతంలో టెంకాయల వేలం రూ.23లక్షల30వేలకు ఖరారు కాగా, తాజాగా ఈ ఏడాది గుంతకల్లుకు చెందిన రంగనాయకులు రూ.23లక్షల65వేలకు టెంకాయలు అమ్ముకునే వేలాన్ని సొంతం చేసుకున్నారు. తలనీలాలు పోగు చేసుకునే వేలానికి రూ.లక్ష చొప్పున ధరావత్తు చెల్లించి 18 మంది పాటదారులు పాల్గొన్నారు. గత ఏడాది తలనీలాలు పోగు చేసుకునే వేలం రూ.52లక్షల5వేలకు ఖరారైంది. ప్రస్తుతం తలనీలాల వేలం రూ 16 లక్షల వద్ద పాట ఆగిపోయింది. కొబ్బరి చిప్పల సేకరణ వేలానికి 11 మంది రూ లక్ష దరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనగా రూ.4లక్షల60వేల వద్ద వేలం పాట నిలిచిపోయింది. గత ఏడాది కొబ్బరి చిప్పల సేకరణ వేలం రూ.6లక్షల25వేలకు ఖరారైంది. తలనీలాల వేలం ,కొబ్బరి చిప్పలు సేకరణ వేలం సంతృప్తి కరంగా లేకపోవడంతో వేలాన్ని వాయిదా వేస్తున్నట్లు పర్యవేక్షణ అధికారి కె రాణి,ఆలయ అధికారి కె విజయ్ కుమార్ తెలిపారు. వాయిదా పడ్డ తలనీలాలు, కొబ్బరి చిప్పల వేలాన్ని వచ్చే నెల 1వ తేదీ ( ఆగస్టు ) న నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, నాగేంద్ర పాల్గొన్నారు. ఏలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అర్బన్ సీఐ సురేష్ బాబు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జనరలే.. మినరల్..!



▸▸ మొదటి పేజీ తరువాయి

ట్రాలీ ఆటోలో 2 వేల లీటర్ల ట్యాంకును ఏర్పాటు చేసి గ్రామాల్లో వీధి వీధి తిరుగుతూ 20 లీటర్ల నీటిని రూ.10-20ల వరకూ అమ్మి కాసులు దండు కుంటున్నారు. నీటి ట్యాంకులను శుభ్రం పరచకపోవడంతో పాచి పట్టి ఉన్న అలాగే మళ్లీ నీటిని వేసి దర్జాగా అమ్ముకుంటూ ప్రజలను అనారోగ్యాల పాలు చేస్తున్నారు. స్థానిక సంస్థలు సరఫరా చేసే నీటిని తాగలేక ప్రజలు శుద్ధి జలాల కేంద్రాలపై ఆధారపడుతున్నారు. దిగువ, మధ్య తరగతి మొదలు సంపన్నుల వరకు వీటిపైనే ఆధారపడు తుండడంతో కేంద్రాల నిర్వహకుల పంట పండుతోంది. వేసవికాలం కావడంతో ఈ వ్యాపారం మూడు పువ్వులు. ఆరు కాయలుగా సాగుతోంది. ప్రతి కుటుంబం నెలకు రూ.200 నుంచి రూ.600లు వరకూ వెచ్చిస్తున్నారు. మండలంలో ఈ వ్యాపారం రూ. లక్షల్లో జరుగుతోంది. ఈ తతంగమంతా తెలిసినా సంబంధి తాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విశేషం.

**నిబంధనలు ఇలా :**

చిన్న తరహా పరిశ్రమ శాఖ నుంచి అనుమతి పొందాలి. కాలుష్య నివారణ సంస్థ వారిచే అనుమతి పొందాలి. మున్సిపల్ లేదా గ్రామ పంచాయతీ అనుమతి తప్పనిసరి. పక్కా భవనంలోనే ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేయాలి. ప్రతి ఆర్వో ప్లాంటుకు ఐఎస్ఐ ఐ మార్కు కలిగి ఉండాలి. ప్రతి ఆర్వో ప్లాంటులో మైక్రో బయాలజీ ల్యాబ్ కలిగి ఉండాలి. ల్యాబ్లో క్వాలిఫైడ్ (కెమిస్ట్రీ అర్హత కలిగిన) ల్యాబ్ టెక్నిషియన్ ఉండాలి. నీరు శుద్ధి చేసిన అనంతరం వ్యర్థజలాలు చెరువుల్లో, కాలువల్లో విడచరాదు. శుద్ధి చేసిన నీటిని స్థానిక సంస్థలు ధృవీకరిస్తూ అనుమతి ఇవ్వాలి.నీటిని క్యాన్లో లో నింపేముందు ట్యాంకును వేడినీటితో శుభ్రం చేయాలి. ఫుడ్ కంట్రోల్ శాఖ అధికారులు పర్యవేక్షణ ఉండాలి.

**నిబంధనలకు నీళ్లు :**

నిబంధనల ప్రకారం వాటర్ ప్లాంట్లో ఎయిర్ కండిషనర్తో పాటు కెమికల్ ల్యాబ్ డ్రోబయోలజీ బ్యాబ్, పిల్లింగ్ గదె, బీఐఎస్ నిబందన ల అనుగుణంగా ప్లాంట్ అంతా స్టెయిన్ లెస్ స్టీల్ తో ఉండాలి. అవే కాకుండా. అధికారులు ప్రతీ మూడు నెలలకోసారి ఆయా ప్లాంట్లలో నీటి నమూనాలను సేకరించి పలు రకాల పరీక్షలు నిర్వహించాలి. సంతృప్తికరంగా ఉంటీనే లైసెను ఇస్తారు. అంతకుముందు ఉంటే కొనసాగిస్తారు. ప్లాంట్ నిర్వహణతో పాటు ప్యాకెట్లు, బాటిళ్లకు కూడా ప్రత్యేక అనుమతి తీసుకోవాలి. కానీ అధికారులు కార్యాలయాలకు సైతం ష్యూరిఫైడ్ పేరుతో ఆ నీటిని సప్లయ్ చేస్తున్న వాటిని ప్రజలకు అందుబాటులో ఉంచడమే కాకుండా అధికారులు తాగుతున్నారే తప్ప అసలు ఈ వాటర్ ప్లాంట్ ఎక్కడ ఏర్పాటు చేశారు. తమశాఖ అనుమతులు ఇవ్వకుండానే ఏ విదంగా నీటిని సరఫరా వేస్తున్నారనే కనీస పట్టింపు లేకుండా తమ కొనసాగిస్తున్నారు.

### నీటి శుద్ధి శూన్యం



వాటర్ ప్లాంట్లలో నీటిని శుద్ధి చేయడం లేదు. ఆటోల ద్వారా నీటిని సరఫరా చేసే విక్రయదారులు మినరల్ వాటర్ అంటూ వడపోయడం మరింత ధారుణం. నీటిలో పాచి వస్తున్నా పట్టించుకునే నాథులే లేరు. అధికారులు నిద్రావస్థలో ఉండడంతో అధికారులు అనుమతులు లేని వాటర్ ప్లాంట్లుపై తనిఖీలు చేయడం లేదు. అధికారులు చుట్టపు రీతిగా సైతం ప్లాంట్లను పరిశీలించడం లేదు. గతి లేక ఆ నీటిని తాగాల్సి వస్తోంది.

**● పత్రా శ్రీనివాసులు, స్థానికుడు, పామిడి.**

### వాటర్ ప్లాంటుకు నోటీసులు జారీ చేశాం



పామిడి పంచాయతీ పరిధిలో సుమారు 12 వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. నీటి శుద్ధిపై ఆయా వాటర్ ప్లాంట్లకు ఇప్పటికే నోటీసులు జారీ చేశాము. ప్లాంట్ల పరిశుభ్రతపై తగిన సలహాలు, సూచనలు చేశాము. ఆర్వో ప్లాంట్లకు ఏయే అనుమతులు ఉన్నాయో సంబంధిత సర్టిఫికేట్లతో రావాలని సూచించాము. యజమానులు స్పందించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.

**● చంద్రశేఖర్, ఈఓ, పామిడి.**

### అరకొర శుద్ధితో ఆరోగ్య సమస్యలు

**- సాకే గోవింద్**



కొందరు వ్యాపారులు నీటిని అరకొరగా శుద్ధి చేసి క్యాన్లలో నింపి ఇదే మినరల్ వాటర్ అంటూ అమ్ముతున్నారు. వీటిని తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. అక్రమార్కులు అనుమతులు లేకుండానే యథేచ్ఛగా వాటర్ ప్లాంట్లు నడుపుతూ జేబులు నింపుకోవడంతో పాటు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతు న్నారు. ఆర్వో ప్లాంట్లు సరఫరా చేస్తున్న వాటర్ మినరలా... జనరలా.. అర్థం కావడం లేదు. ఐఎస్ఐ మార్క్ లేకుండా నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్లపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## స్థల సమస్యలను కోర్టులో పరిష్కరించుకోవాలి : జిల్లా ఎస్పీ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలోని భూ సమస్యలు, స్థల సమస్యలను చట్టపరంగా కోర్టులో పరిష్కరించుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎన్ రత్న పేర్కొన్నారు. ఆమె సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయంలో మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తొలిసారిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలు నలుమూల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి సమస్యలను తెలుసుకుని వారితో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ, ప్రధానంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలు మహిళా సమస్యలు ఎస్సీ ఎస్టీ వికలాంగులు వృద్ధుల ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత నిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి వారి సమస్యలపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చట్టపరంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉన్నతాధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ దృష్టికి 36 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. వాటి పరిష్కారం కోసం ఫిర్యాదుదారుల ముందే సంబంధిత అధికారులకు చర్చించి కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి ఎన్ విష్ణు లీగల్ అడ్వైజర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్‌బిఎస్ఐ ప్రదీప్ తదితరులు ఉన్నారు.

## ఆకలి తీర్చడమే నిజమైన అన్నపూర్ణేశ్వర సేవ

### – జస్టిస్ ఉమాదేవి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆకలి తీర్చడమే నిజమైన అన్నపూర్ణేశ్వరుని సేవ అని ఎంతోమంది రోడ్ల మీద వివిధ ప్రాంతాలలో క్షు భాదను అనుభవిస్తూ నిరంతరం నరక యాతన అనుభవిస్తున్నారని, అటువంటి వరని గుర్తించి వారికీ సేవ చేయడమే అన్నపూర్ణేశ్వరుని సేవ చేసినట్లే అని ఆంధ్ర ప్రదేశ్ హై కోర్ట్ జడ్జి జస్టిస్ శ్రీమతి ఉమాదేవి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగుల సహాయకుల కొరకు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సాయి నిత్య నారాయణ సేవ కార్యక్రమం లో ముఖ్య అతిదిగా పాల్గొని అన్న ప్రసాదాన్ని వితరణ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవ చేయడం సమజంలో ప్రతి ఒక్కరి భాద్యతని స్వచ్ఛంద సంస్థలు బాధ్యతాయుతంగా సేవలందించాలని సాయి ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలను, ఆధ్యక్షుడు విజయసాయి కుమార్ సేవలను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవలను అందించాలని కోరారు. తాను స్వతహగా బాబా భాక్తురాలని, బాబా కుడా ఆకలి అయ్యే వాడికి పట్టెడమే నిజమైన భగవంతుని పూజ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్, సభ్యులు , రాఘవేంద్ర,కమల్నాథ్, నారాయణ నాయక్, నవీన్ కుమార్, విఘ్నేశ్, ఫణి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు సీట్లు తీసుకురావడంలో డీసీఓ నిర్లక్ష్యం

### –జిల్లా కలెక్టర్‌కు వీసీకె పార్టీ రాష్ట్ర కార్యదర్శి మంద రమేష్ ఫిర్యాదు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లా వ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో గత, ప్రస్తుత విద్యా సంవత్సరంలో అదనపు సీట్లు తీసుకు రావడంలో ప్రస్తుత డీసీవో మురళీకృష్ణ నిర్లక్ష్యం వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమర్‌కు వీసీకె పార్టీ రాష్ట్ర కార్యదర్శి మంద రమేష్ ఫిర్యాదు చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ వినోద్‌కుమర్‌కు డీసీవో వైఖరిపై వివరించారు. అనంతపురము జిల్లాలో పేదరికం, కరువు పరిస్థితులు, చదివించుకోలేని దళితుల పిల్లలను దుస్థితిని గత డీసీవో అప్పటి జిల్లా కలెక్టర్, రాష్ట్ర గురుకులాల సెక్రటరికి దృష్టికి తీసుకెళ్ళి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు వందలాది అదనపు సీట్లు ఇచ్చారన్నారు. ప్రస్తుత డీసీవో మురళీకృష్ణ ఈ జిల్లా పరిస్థితులను రాష్ట్ర గురుకులాల అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి గత, ప్రస్తుత ఏడాది ఒక్క అడిషనల్ సీటు తీసుకురాలేకపోయాడని కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుత డీసీవో అదనపు సీట్లు పెంచడానికి చొరవ కాని, పెంచడానికి ఇష్టం లేన్నట్లు ఉందని ఆయన వివరించారు.



## నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా పనిచేస్తా

### –ఉమ్మడి అనంత జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్‌కుమార్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** గృహ అవసరాలకు, రైతుల వ్యవసాయ బోరు మోటార్లకు, పరిశ్రమలకు ఎలాంటి అవాంతారాలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని విద్యుత్ శాఖ నూతన ఎస్ఈ సంపత్‌కుమర్ పేర్కొన్నారు. తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో ఈఈ పనిచేస్తున్న సంపత్‌కుమర్ ఎస్ఈగా పదోన్నతి పొంది ఉమ్మడి అనంతపురము జిల్లాకు నియమితులయ్యారు. ఆయన ఆదివారం విద్యుశాఖ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. సోమవారం ఆయన విద్యుత్ ప్రధాన శాఖ కార్యాలయంలో విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఈ సంపత్‌కుమర్ మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఏఈ, ఏడిఈగా సుదీర్ఘ కాలంగా పనిచేయడంతో సమస్యలపై పూర్తిగా అవగాహన ఉందన్నారు. రైతుల వ్యవసాయ బోర్లను విద్యుత్ కనెక్షన్‌లు,ట్రాన్స్‌పార్మర్లు సంబంధించి పైళ్ల అన్నింటిని పరిశీలించి పెండింగ్‌లో లేకుండా చూస్తానన్నారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో చుట్టూ వినియోగదారులను, రైతులను తిప్పకుండా ఎప్పటి సమస్యలు అప్పడు పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు. ఎస్ఈ



సంపత్‌కుమర్‌కు శుభాకాంక్షల వెల్లువ ఉమ్మడి అనంతపురము జిల్లా ఎస్ఈగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఈ సంపత్‌కుమర్‌కు సోమవారం జిల్లా విద్యుత్ ప్రధాన కార్యాలయానికి విద్యుత్ శాఖ ఏఈలు, ఏడీఈలు, ఈఈ, విద్యుత్ ఉద్యోగ సంఘాల నాయకులు, కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, లైన్‌మెన్లు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఈ సంపత్‌కుమర్‌కు పుష్పగుచ్చాలు అందచేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ ట్యాప్‌లు పంపిణీ

### – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి మేజర్ న్యూస్:–విభిన్న ప్రతిభావంతుల సమస్యలు తీర్చడానికి అవసరమైన సమగ్ర సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విభిన్న ప్రతిభా వంతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ కళాశాలలో డిగ్రీ, పి.జి చదువుతున్న విభిన్న ప్రతిభావంతులకు 54 వేల రూపాయలు విలువచేసే 15 ల్యాప్ ట్యాప్ లనుజిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ కొండయ్యలు పాల్గొన్నారుఈ సందర్భంగా కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులు చదువుతున్న కళాశాలపై ఆరా తీశారు. సంవత్సరానికి 2,50,000 రూపాయలు ఆదాయం లోబడి ఉన్న విభిన్న ప్రతిభావంతులు, ఐటిఐ నుండి పి.జి వరకు చదువుకున్న, చదువుతున్న విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులు ల్యాప్ టాప్ లు కావాలంటే సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి కార్యాలయానికి ఆన్లైన్ లో, లేక నేరుగా గాని దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వెంకటరమణ, రామాంజనేయు లు, కేశవులు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కుమారి నిత్య, యశ్వంత్ రెడ్డి, దివ్యశ్రీ లు లాప్టాప్ లు అందుకున్నారు.

## అనంత అభివృద్ధికి కమిషనర్ అన్ని విధాల సహకారం

### – నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరం అభివృద్ధి కోసం కమిషనర్ మేఘస్వరూప్ అన్ని విధాలుగా సహకారము అందించారని మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. సోమవారం సాయంత్రము నగర పాలకలోని కమిషనర్ చాంబర్లో డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డితో కలిసి బదిలీ అయిన కమిషనర్ మేఘ స్వరూప్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ అనంతపురం నగర కమిషనర్ గా మేఘస్వరూప్ ఏడు నెలల పాటు పనిచేశారన్నారు. అనంతపురం నుంచి సబ్ కలెక్టర్ గా మదనపల్లికి బదిలీ కావడంతో ఆయనకి మరింత హెూదా లభించినట్లు అయిందన్నారు. యువకుడు, ఉత్సాహవంతుడైనటువంటి మేఘ స్వరూప్ భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు వేగంగా పొందుతారని ఆకాంక్షించారు. ఏడు నెలల కాలంలో మా పాలకవర్గం కమిషనర్ కు సంపూర్ణంగా సహాయ సహకారాలు అందించాయన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ గా నియమించబడిన మున్సిపల్ ఆర్డీ పీవీఎస్ఎస్ మూర్తిని అభినందించారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలాంజనేయులు, సైఫల్ల బేగ్, వెంకటరమణ,వైసీపీ నాయకులు చింతకుంట మధు, తిరుపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిసిఓపై కలెక్టర్ ఆగ్రహం

### – అనుమతి తీసుకోకుండా వెళ్లితే అర్జీదారులకు ఎవరు సమాధానం చెబుతారని మండిపాటు

### – అర్జీలు తీసుకోవడానికి వచ్చిన కురుగుంట ప్రిన్సిపాల్‌ను బయటికి వెళ్లిపోమన్న కలెక్టర్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అంబేద్కర్ గురుకులాల పాఠశాలల ఉమ్మడి జిల్లా కన్వీనర్ (డీసీవో) ఏ.మురళీకృష్ణపై జిల్లా కలెక్టర్ వినోద్‌కుమర్ ఫోన్‌ల్లో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కు డిసివో హాజరు కాలేదు. ఆయన సత్యసాయి జిల్లా కలెక్టర్ పిలిచారని అక్కడ జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వెళ్లుతున్నానని చెప్పి కురుగుంట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సునీతను అనంత జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి పంపించారు. ఆమె హాజరై అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సీట్లకు వచ్చిన వినతులు స్వీకరిస్తున్నారు. ఇంతలోనే ఆర్జీలు తీసుకోవడానికి రెవిన్యూ భవన్‌కు జిల్లా కలెక్టర్ వినోద్‌కుమర్ వచ్చారు. అక్కడ ఆర్జీలు స్వీకరిస్తుండగా అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సీట్ల కోసం, అడిషన్లు పెంచాలని విద్యార్థుల తల్లితండ్రులు, ప్రజా సంఘాల నుంచి పెద్ద ఎత్తున వినతులు, ఫిర్యాదులు వస్తున్నాయి. ఇంతలోనే కలెక్టర్ డిసివోను పిలవగా ప్రిన్సిపల్ సునీత వచ్చారు. "మీరు ఎవరూ ఎందుకు వచ్చారని అడగగా,,, సార్ నేను కురుగుంట పాఠశాల ప్రిన్సిపల్ , డిసివో సార్ పంపించారు అని చెబుతుండగానే... కలెక్టర్ డిసివో ఎక్కడి వెళ్లాడు... ఎవరూ అనుమతి తీసుకుని వెళ్లారని మండిపారు. మీరు వెంటనే బయటకు వెళ్లిపోండని ప్రిన్సిపల్ సునీతను ఆదేశించడంతో వెంటనే ఆమె రెవిన్యూ భవన్ నుండి బయటకు వచ్చారు. ఆ తరువాత అంబేద్కర్ గురుకుల పాఠశాలల వచ్చిన ఆర్జీలను కూడా జిల్లా బీసీ గురుకుల పాఠశాల కన్వీనర్ సంగీత కుమారి తీసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమర్ డిసివోకు ఫోన్ కలపాలని సిసికి చెప్పగా ఆయన వెంటనే డిసివో మురళీకృష్ణకు ఫోన్ చేశారు. ఫోన్లోనే డిసివో పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసివో సత్యసాయి జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు ఇక్కడ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చానని డీసీవో చెబుతుండగానే కలెక్టర్ ఎవరూ అనుమతి తీసుకుని వెళ్లావని ప్రశ్నించారు. మీపై ప్రజా సంఘాల నాయకులు ఇక్కడికి వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారని,వాటికి ఎవరూ సమాధానం చెబుతారని డీసీవో పై మండిపడ్డారు.

# ఫోటో,వీడియో గ్రాఫర్స్ బిల్లులను చెల్లించండి

**-కలెక్టర్‌కు వినతి**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికల్లో శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలో ఉన్న 5 మండలాల్లోనూ ఫోటోగ్రాఫర్ మరియు వీడియో గ్రాఫర్ లుగా విధులు నిర్వహించిన వారికి అధికారులు వెంటనే బిల్లులు చెల్లించాలని పెనుకొండ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. పుట్టపర్తి కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారాల వేదికలో భాగంగా వారు జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వ అధికారులు పెనుకొండ నియోజకవర్గంలో ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ లను దాదాపు 57రోజులు ఎన్నికల విధులలో పని చేయించుకున్నారని తెలిపారు. ఒక్క రూపాయి కూడా అడ్వాన్స్ ఇవ్వకుండా ఎలక్షన్స్ అయిపోయిన వెంటనే బిల్లులు పూర్తిగా చెల్లిస్తామన్న ప్రభుత్వ అధికారులు ఇప్పుడు సుమారు రెండు నెలలు కావస్తున్నా కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా పెళ్లిళ్ల సీజన్ లేకపోవడంతో ఫోటో, వీడియో



గ్రాఫర్స్‌ల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కావున దయచేసి మాకు రావలసిన ఎలక్షన్ బిల్లును వెంటనే చెల్లించాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గం ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ గోరంట్ల జనార్ధన, లక్ష్మీనారాయణ, భాస్కర, కేశవ, తిరుపాల్, జిలాన్ భాషా, పెనుకొండ అనిల్ కుమార్ పురుషోత్తం, రాజు, భాషా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

**రామగిరి మేజర్ న్యూస్** గంతి మర్రి ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటో తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సోమవారం రోజు స్థానిక పాఠశాల ఆవరణ నందు ఉచితంగా విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు%ం% ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ శెట్టిపి జయ చంద్రా రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీనివాసులు గారు హాజరై విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, అట్టలు తదితర విద్యాసామాగ్రి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ ఆత్మీయ ట్రస్టు ద్వారా విద్యార్థులకు పుస్తకాలు అందజేయడం, అభినందనీయం హర్షనీయమని సామాజిక స్పృహలో భాగంగా సమాజ శ్రేయస్సు కై



ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్న ఆత్మీయ ట్రస్ట్ ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.. స్థానిక గ్రామ పెద్దలు టిడిపి నాయకులు బాలరాజు, తెలుగు యువత అధ్యక్షుడుబ్రహ్మ, మనోహర్, అక్కులప్ప, నాగరాజు, ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, శివయ్య, విజయ్ కుమార్, ఉమామహేశ్వర్ , సచివాలయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ పద్మావతి విద్యార్థిని తల్లితండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎస్పీని కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సోమవారం స్థానిక పుట్టపర్తిలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పిగా నూతనంగా భాద్యతలు చేపట్టిన వి రత్నను వారి కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి మన జాతీయ చిహ్నం జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంలో పార్టీ జిల్లా శ్రేణులు పాల్గొన్నారు..




# మానవతను చాటుకున్న తారక్ చేయూత ట్రస్ట్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని తారక్ చేయూత ట్రస్ట్ గత కొన్ని సంవత్సరాలుగా పలు రకాల సేవలు చేస్తూ,, ప్రజల వద్ద, అధికారుల వద్ద, దాతల వద్ద మంచి గుర్తింపు పొందారు. ఇందులో భాగంగానే పట్టణంలోని రామ్ నగర్ లో నివాసముంటున్న చేనేత కార్మికుడి కూతుర్లు నీలూరి నికిత, నీలూరి దక్షిత ప్రాణాలు కాపాడాలని తారక్ చేయుట ట్రస్ట్ వారిని ఆశ్రయించారు. ఈ సందర్భంగా తారక్ చైత ట్రస్ట్ అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ నిఖిత, దక్షిత లకు జ్వరము వచ్చి అధికంగా ఫిట్స్ రావడంతో, హాస్పిటల్కు చూపించడం జరిగిందన్నారు. పరిస్థితి విషమం కావడంతో అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి జ్వరం అధికంగా ఉన్నందున మెదడులో రక్తము గూడు కట్టి కోమాలోకి వెళ్లిపోయారని తెలిపారు. తిరిగి బెంగళూరు హాస్పిటల్కు వెళ్లాలన్న సూచన మేరకు మమ్ములను ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. పిల్లల తండ్రి సిల్క్ హౌస్ లో గుమాస్తాగా పని చేస్తున్నాడని రెక్కాడితే డొక్కాడ నీ పరిస్థితి అని తెలిపారు. దీంతో తాము వారిని పరామర్శించడం జరిగిందని, సమాచారం అందుకున్న సంఘ రాఘవ వెనివెంటనే 20వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని,



మరో 20 వేల రూపాయలను తారక్ చేయుట ట్రస్ట్ సభ్యులు కూడా వేసుకొని తల్లిదండ్రులకు అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆపరేషన్కు మూడు లక్షల రూపాయలు ఖర్చవుతుందని డాక్టర్లు తెలిపారు. దీంతో తల్లిదండ్రుల తెలిపిన మేరకు ఫోన్ పే నెంబర్ 8985799002 కు ఆసక్తి గల దాతలు సహకరించాలని తెలిపారు.

## డ్రైనేజీలు శుభ్రం చేయించిన టీడీపీ నాయకులు

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని 34వ వార్డులో అధ్వాన్నంగా ఉన్న డ్రైనేజీలను, ముళ్లకంపలను టీడీపీ నాయకులు శుభ్రం చేయించారు. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు... వార్డ్ వాచ్లో కార్యక్రమంలో భాగంగా వార్డులో పూడకపోయిన డ్రైనేజీలు పారిశుద్య కార్మికులచేత శుభ్రం చేయిం చారు.



అదేవిధంగా ఇళ్ల మధ్యలో ఉన్న ముళ్లకంపలను తొలగించారు. డ్రైనేజీలు చెత్తాచెదారంతో నిండిపోయి వర్షాలు వచ్చినప్పుడు వర్షపు నీటితో నిండిపోయి రోడ్డుపైకి ప్రవహిస్తోంది. దీంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని స్థానికులు తమ దృష్టికి తీసుకురావడంతో కాలువలను శుభ్రం చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి నాగూర్ హుస్సేన్, పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, మాదవరెడ్డి, 34వ వార్డు ఇన్చార్జ్ ముతుకూరు బీబీ, టీడీపీ విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షుడు నాగుర్ ఉమర్ పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించండి

**-కమిషనరుకు కాలనీవాసుల వినతి**

**ధర్మవరం మేజర్ న్యూస్ :** పట్టణ సమీపంలోని పోతులనాగేపల్లి కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ రాంకుమారు వినతిపత్రం అందజేశారు. కాలనీలో దాదాపు 200 కుటుంబాలు నివాసముం టున్నాయని, తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని కమిషనరు విన్నవించారు.చివరికి నీళ్ల ట్యాంకుకు రూ.400 వెచ్చించి తాగునీటిని కొనుగోలు



చేస్తున్నామన్నారు. కావున తాగునీటి సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు రామాంజినేయులు, సునంద, శ్రీనివాసులు, శ్రీరాములు, రవికుమార్, గోవిందు,జయచంద్ర, బాలు, సుధాకర్ తదితరులు కమిషనరు విన్నవించారు.స్పందిం చినత్వరలో తాగునీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానన్నారు.

## మున్సిపల్ కాంట్రాక్టు ఉద్యోగి మృతి

**-మృతుని కుటుంబానికిసాటి ఉద్యోగులు ఆర్థికసాయం**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం మున్సిపాలిటీలో కాంట్రాక్టు పద్ధతిన వాటర్ సప్లై పం పు ఆపరేటర్గా పనిచేస్తున్న బొగ్గు వెంకటరాముడు (56) సోమవారం అనారోగ్యం తో మృతిచెందాడు. విషయంతెలుసుకున్న తోటి మున్సిపల్ కాంట్రాక్టు ఉద్యోగులు, సిబ్బంది మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మున్సిపల్ ఉద్యోగులు తమవంతుసాయంగా మృతుని కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం అం దజేశారు. నివాళుర్పించిన



వారిలో మున్సిపల్ వాటర్సప్లై కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్నాయకులు మహేశ్, దాసరిసురేశ్, రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారు.

## మున్సిపల్ పాఠశాలల తనిఖీ

**- ఎంఈఓ గోపాల్ నాయక్, మంత్రి సిబ్బంది**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని 29వ వార్డులోని మున్సిపల్ పాఠశాలను మంత్రి సత్య కుమార్ యాదవ్ సిబ్బంది, ఎంఈఓ గోపాల్ నాయక్ కలిసి పరిశీలించారు. అనంతరం హెడ్మాస్టర్ ఉమాపతి ద్వారా మధ్యాహ్న భోజన పథక వివరాలను మెనూ అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న



భోజనం యొక్క రుచి వివరాలను నేరుగా విద్యార్థినిల ద్వారా అడిగి తెలుసుకున్నారు. హెడ్మాస్టర్ మాట్లాడుతూ పాఠశాల సంఖ్యకు తగ్గట్టుగా పిల్లలు కూర్చొని తినడానికి డైనింగ్ హాల్, టాయిలెట్స్, పాఠశాల చుట్టూ పెద్ద కాంపౌండ్ కావాలని వారు విజ్ఞప్తి చేశారు. మంత్రి సిబ్బంది మాట్లాడుతూ మంత్రి దృష్టికి తమ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పాఠ్యపుస్తకాలు పంపిణీ - ఎంఈఓ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, మోడల్ కాలేజ్, బాలుర బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఈ నెల 23వ తేదీన పట్టణంలోని కోట మున్సిపల్ స్కూల్లో పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటర్మీడియట్ ప్రభుత్వ విద్యార్థులకు కిట్టు రూపంలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ధర్మవరం రూరల్, టౌన్ లో ఉండే 101 ప్రభుత్వ ప్రాథమిక,



మాధ్యమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఇప్పటికే పాఠ్యపుస్తకాలను ఇవ్వడం జరిగిందని వారు తెలియజేశారు. ఇంటర్మీడియట్ చదువుతున్న 847 మందికి పుస్తకాలు నోట్లు పంపిణీ చేయడంతో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వీటిని విద్యార్థులు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఉపాధ్యాయులను పని సర్దుబాటు చేయాలి : ఎస్‌టియు



కదిరి, మేజర్ న్యూస్: గత కొన్ని నెలల నుండి పదవీ విరమణల వల్ల జిల్లా వ్యాప్తంగా అనేక ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, ఉపాధ్యాయుల కొరత తీర్చడానికి పని సర్దుబాటు వెంటనే చేపట్టాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఓబుల్ రెడ్డి పల్లి, ఉబ్బర వాండ్లపల్లి, పొలతల వాండ్లపల్లి, తలుపుల, నూతన కాలువ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ విరమణల అనేక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఏర్పడిం దని , దాని వలన పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల మీద పని భారం ఎక్కువగా ఉందని తెలిపారు. ఉపాధ్యాయుల కొలత వలన పిల్లలకు బోధన కుంటు పడుతుందని, వెంటనే ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలలో పని సర్దుబాటలో భాగంగా ఉపాధ్యాయుల ను నియమించి పిల్లలకు నాణ్యమైన విద్య ఉందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్ ఐ.వి. రమణా నాయక్, మండల అధ్యక్షులు ఫయాజ్, ఎన్ పి.కుంట మండల కార్యదర్శి వీర మహేశ్వర, ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి పాల్గొ

## రోడ్డు ప్రమాదంలో టీడీపి కార్యకర్త మృతి

### – రూ.20వేలు ఆర్థిక సాయం అందచేసిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



మడకశిర, మేజర్ న్యూస్ బీ మండల పరిధిలోని బుల్లసము ద్రం గ్రామానికి చెందిన టీడీపీ పార్టీ కార్యకర్త ప్రసాద్, ఈ రోజు ఉదయం బుళ్ళసముద్రం గ్రామం లో రహదారిని దాటుతుండగా ఐ చర్ వాహనం ఢీకొనడం తో ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం తెలుసు కున్న స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఇరువురు కలసి చరవాణి ద్వారా కుటుంబ సభ్యులతో మాట్లాడి , వెంటనే తన వ్యక్తిగత సహాయకులు రవికుమార్ ద్వారా 20వేల రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడు ప్రసాద్ కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల భరోసా ఇచ్చారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని రైతుల ధర్నా..

అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలోని చినగా నిపల్లి పీడర్ గ్రామాల కు చెందిన రైతులు సోమవారం మండల కేంద్రంలోని స్థానిక సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వురు రైతులు మాట్లా డుతూ గత వారం రోజులుగా చినగాని పల్లి పీడర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా లేక పోవడంతో బోరు బావులు కింద సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు స్థానిక ట్రాన్స్కో అధికారులకు, లైన్ మెన్ కు విద్యుత్ సమస్యపై పలుమార్లు విన్నవించుకున్న వారు పట్టించుకోని పాపం పోలేదని రైతులు ట్రాన్స్ కో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మా గ్రామాలకు విద్యుత్ సమస్య, పరిష్కరిం చేంత వరకు , మిగిలిన గ్రామాలకు, సబ్ స్టేషన్ లో కూడా విద్యుత్ సరఫరా నిలిపివేయా లని రైతుల పట్టు పట్టడంతో ఈ విషయం తెలుసుకున్న ఏడి ఓబులేసు ట్రాన్స్కో సిబ్బందితో మాట్లాడి తక్షణమే ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా చేపట్టాలని సిబ్బందికి ఆదేశించడంతో ఆయా గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్య అయ్యిన విద్యుత్ వైర్లు చెట్లు పైకి ఉండడంతో సమస్యగా మారిందని తక్షణ ఉపశమనం కింద చెట్లను తొలగిం చడంతో విద్యుత్ సమస్య కొద్ధిమేరా తీరింది. అయినా రైతు లు శాశ్వత పరిష్కారం చూపాలని రైతుల పట్టుబట్టారు. వారం పది రోజుల్లో చినగానిపల్లి పీడర్ గ్రామాలకు శాశ్వత విద్యుత్ సమస్యను పరిష్కరిస్తామని ఏడి హామీ ఇవ్వ దంతో రైతుల ఆందోళన విరమించారు.



## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలో వర్డ్ ఎన్జీవో ఆధ్వర్యం లో నాబార్డ్ సహ కారంతో మహిళలకు ఎల్ ఈ డి పి ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తు న్నారు. శిక్షణ పొందుతున్న మూడు బ్యాచ్ సభ్యులకు సోమవారం కదిరి మున్సిపాలిటీ జడ్జి కాలనీ బ్యాక్ సైడ్ శుభశ్రీ సారీస్ ప్రింటింగ్ సెంటర్ నందు అర్థిక అక్షరాశ్యత అవగహన కార్యక్రమాని నిర్వహిం చారు. అర్థిక అక్షరా స్యత కౌన్సిలర్ వీర మారుతి మాట్లడుతూ ప్రతిఒక్కరు డబ్బులను పొదుపు చేసుకో వాలని , ఖర్చులు తగించుకొని డబ్బులు పొదుపుచుకోవాలని తెలిపారు . పొదుపు భవిషత్తు అవసరాలకు ఉపయోగపడుతుంది .పేదలందరికీ బీమా పదవిలోకి పరిధిలోకి తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తోంది అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన , ప్రధాన మంత్రి సురక్ష బీమా , అటల్ పెన్షన్ యోజన వినియోగించుకోవాలి . ప్రభుత్వమూ ఇచ్చు డబ్బులును వల్ల జివనోపాది కి వినియో గించుకొవాలి. వృధా ఖర్చులు చేసుకోకూడ దు అని తెలియజే శారు. సైబర్ మోసాలు పై అవగహన కల్పిం చారు.



డిజిటల్ బ్యాంకింగ్ లాభాలు గురించి తెలియజే శారు. వర్డ్ ఎన్జీవో యశోద మాటాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరు బీమాలను వినియోగించుకోవాలని తెలియజేశారు . శిక్షణ పొందిన వారు శిక్షణ తర్వాత వర్క్ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి, బిజినెస్ చేసుకోవాలనుకుంటే వర్డ్ ఎన్జీవో ఎప్పుడు మీకు సపోర్ట్ ఉంటుందని, మీరు ఉపాధి పొంది పదిమం దికి ఉపాధిని ఇవ్వాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్డ్ ఎన్జీవో సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలపై అవగాహన..

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ కే సి కుల్లాయప్ప నాయక్ పేర్కొన్నారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలలో భాగంగా ఆయన సోమవారం పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది. ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం, సాగించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు,వ్యక్తి గత శుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండ ఉండాలని అవగాహన కల్పించి, దోమ పుట్ట కూడదు,. కుట్ట కూడదు, చిన్నదోమ పెను ప్రమాదం, దోమతెరలు వాడండి, దోమకాటు పెను ప్రమాదం,నీటి నిల్వలు దోమలకు ఆవాసాలు, వేపాకు పొగ దోమలుకు సెగ అనీ తెలిపియజేసి, మలేరియా, డెంగ్యూను దూరంపెట్టండని కోరారు. ఈ కార్యక్రమంలో



జిల్లా మలేరియా అధికారి డాక్టర్ కే.సి కుళ్లాయప్ప నాయక్, సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, సహాయ మలేరియా అధికారి లక్ష్మీ నాయక్, ఎస్ యు ఓ రమణయ్య . వెంకటేష్ , సూపర్ వైజర్ వెంకటరమణ, ఎమ్మెల్ హెచ్పి. అపర్ణ,రాజశేఖర్, పంచాయతీ సెక్రటరీ మూర్తి ఆరోగ్య కార్యకర్త ప్రమీల ఆశ కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు సమయ పాలన పాటించాలి

### – డిఎల్‌పిఓ అంజినప్ప



నల్లచెరువు, మేజర్ న్యూస్ : సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వనియమాల ప్రకారం సమయపాలన పాటించి, నిర్ణీత సమయపాలన పాటించాలని డియల్పీఓ అంజినప్ప ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని సచివాల యం-2 ను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. హాజరు పుస్తకంను పరిశీలించి సమయా నికి హాజరుకానీ సచివాలయ కార్యదర్శిని మంద లించారు. మళ్లీ నిధులకు ఆలస్యంగా వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది సచివాలయ పరిధిలోని ప్రజలందరికీ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కారంకు కృషి చేయాలన్నారు. అనంతరం తవళం మర్రి, పంతుల చెరువు, గ్రామ సచివాలయం లని పరిశీలించారు. ఈఓఆర్డి నసీమా, కార్యదర్శులు వసుంధర, గోపి, రమణప్ప, మహిళా పోలీస్ నాగమణి, సిబ్బంది ఉన్నారు.

## డిపో మేనేజర్‌కు ఎన్ఎంయు నాయకులు వినతి



కదిరి, మేజర్ న్యూస్: డిపో మేనేజర్ మైనుద్దీన్ కు ఎన్ఎంయు డిపో కమిటీ ఆధ్వర్యంలో మెమోరాడం ఇవ్వడం అయినది ఉద్యోగ భద్రత ఇచ్చిన సర్కులర్ జనవరి ఒకటి అమలు చేయక సంస్థలో పనిచేయు ఉద్యోగులు ఆ భద్రత భావంతో ఉద్యోగం చేయలేక చాలా ఇబ్బం దులు ఎదుర్కొం టున్నారు. వీటిపై తీసుకునే ఏకపక్ష నిర్ణయాల వల్ల ఉద్యోగులు చాలా నష్టపోతున్నారు. జూలై 2023 సంవత్సరం వరకు అమలు చేసి తరువాత అమలు చేయ డం లేదు. ఈ సంవత్సరం జూన్ 28 హెడ్ ఆఫీస్ వారు సర్కులర్ రద్దు కాలే దని లెటర్ ఇచ్చారని, మీరు దాన్ని పరిగణలో తీసుకొని డిపోలోని ఉద్యోగులకు తప్పులు మన్నించి, ఉద్యోగ భద్రత సర్కులర్‌ను అమలు చేసి ఉద్యోగులందరికీ న్యాయం చేయాలని డిపో మేనేజర్‌కి కోరారు. కార్యక్రమంలో ఎన్ఎంయు నాయకులు పాల్గొన్నారు.

## భవిష్యత్తును నిర్దేశించే సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎంఈఓ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** విద్యార్థినులు ఉజ్వల భవిష్యత్తుకు పునాదివేసే ఈ సమయాన్ని వృధా చేయక, క్రమ శిక్షణ, ఆసక్తితో విద్య ను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంఈఓ రమణప్ప స్థానిక బీసీ బాలికల వసతి గృహ విద్యా ర్థులకు సూచించారు. సోమవారం స్థానిక బీసీ బాలికల వసతి గృహాన్ని ఆయన సంద ర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ఒక బాలిక విద్యావంతురాలు అయినా ఆ కుటుంబం లో అందరూ విద్యావంతులవుతారన్నారు. మగ పిల్లలతో సమానంగా బాలికలు ఉన్నత చదువులు చదవాలని ఆలోచనతో బాలికల కొరకు ప్రభుత్వం ప్రత్యేక వసతి గృహాలు, ప్రత్యేక ప్రోత్సాహక పథకాలు అమలు చేస్తోందన్నారు. చదువుకుంటున్న, వసతి గృహాలలో ఉన్న బాలికల సంరక్షణ కోసం ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందన్నారు. ప్రస్తుత సమయంలో ప్రైవేటు పాఠశాలలు, వసతి గృహాలలో ఉండి చదువుకోవా లన్న లక్షలాది రూపా యలు వేయమవు తుందని ప్రభుత్వం ఉచిత వసతి నాణ్యమైన విద్య విద్యా విద్యా సామాగ్రి అందిస్తోందని తద్వారా తల్లిదం డ్రులపై విద్యార్థులకు ఆర్థిక భారం తప్పు తుందన్నారు. విద్యార్థు లకు ప్రభుత్వ నిర్దేశిత సూచనల మేరకు నాణ్యమైన ఆహారం, ఆహ్లాదకరమైన వాతా వరణ



కల్పన, విద్యా ర్థుల ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రతపై వసతి గృహ నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమన్నారు, ప్రభుత్వం అందిస్తు న్న వసతులను విద్యార్థులు సద్విని యోగం చేసుకొని ఉన్నత స్థాయి చేరు కోవాలన్నారు. పురుషు లతో సమానంగా అన్ని రంగాలలో బాలికలు ప్రతిభ చాటు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ సులోచన, మస్తానమ్మ, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలి

## – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి మేజర్ న్యూస్: జిల్లా స్థాయిలోని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలని సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాల యంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న సమస్యలను అధిగమించి, ప్రగతిని సాధించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దాదాపు 265 అర్జీలను స్వీకరించారు.ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, జిల్లాలో దృష్టి సారించాల్సిన అంశాలపై శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో ఎటువంటి బాధాకర సంఘటనలు జరగకుం డా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని పనులు చేపట్టాలన్నారు. జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు వారానికి ఒక్కరోజు అనగా శు క్రవారం వసతి గృహాలు, రైతు సేవా కేంద్రాలు, ప్రభుత్వాసుపత్రులు తనిఖీలు చేసి, సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో మీ మాతృ శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్షించుకోవాలని తెలి పారు. ప్రతి సోమవారం ఉదయం 9.30 నుండి 10.30, చివరి శుక్రవారం లలో మీ మీ క్షేత్రస్థాయి పర్యటనలో సమస్యలపై రాండమైజేషన్ పై చర్చిం చడం జరుగుతుందన్నారు. ఆయా శాఖలు సమన్వయ సమావేశం నిర్వహించుకోవాలని ఆదేశిం చారు. మీ శాఖలలో కింద స్థాయి సిబ్బందితో సమన్వ యంతో పనిచేసుకొని శాఖ లోని ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గతవారం రాండిమైజేషన్ లో మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి పెట్టి కొన్ని సమస్యలు తీసుకురావడం జరిగిందని, సికె పల్లి నందు వసతి గృహాలలో సెప్టిక్ ట్యాంకులను క్లీన్ చేయాలని, చిలమత్తూరులో అన్ని సంక్షేమ వసతి గృహాలలో విద్యుత్ సౌకర్యము ఏర్పాటు చేయాలని, మడకశిర నందు బీసీ సంక్షేమ వసతి గృహాలలో ఆగలి నందు శానిటేషన్ మెరుగుపరచాలని నివేదికలు అందజేస్తున్నారన్నారు తాడిమర్రి, సోమందేపల్లి బీసీ సంక్షేమ వసతి గృహాలను బీసీ సంక్షేమ అధికారి క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కేసులు లేకుండా చూడవలసిన బాధ్యత మీ పైన ఉన్నదని హెచ్చరించారు. వార వారం నిర్వహించే మీకోసం కార్యక్రమంలో ఉదయం 9:30 నుండి మండల స్థాయి, డివిజన్ స్థాయి, ఆయా ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఆర్డీవోలు హాజరుకావాలన్నారు. మీకోసం కార్యక్రమం ప్రారంభించే ముందు కచ్చితంగా హాజరు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. వసతి గృహాలకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, సివిల్ వర్క్ సంబంధించి ప్రభుత్వానికి నివేదికలు పంపి నిధులు మంజూరు అయ్యాక పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ తగాదా కేసులలో ఆ ఆయా హెచ్ఓడి లు సమగ్ర కేసులకు సంబంధించిన పూర్తి వివరాలు అవగాహన కలిగి ఉండాలన్నారు.

## చీని రైతులను ఆదుకోవాలి – సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంత మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న ఈ-నామ్ ఆన్లైన్ సిస్టం ద్వారా దళారులు మార్కెట్ యార్డ్ ద్వారా బయటికి వెళ్తున్న రైతులు పండిస్తున్న ఉద్యాన , వ్యవసాయ సంబంధించినట పంటలను రైతుకు తమ పంట తీసుకోవడం వల్ల ఎంత రేటుకు వెళ్లిందో తెలియకపోవడంతో పండ్ల రైతులు నష్టపోతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పేర్కొన్నారు. చీనీ రైతులు సోమవారం జిల్లా మార్కెట్ యార్డ్ వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఆధ్వర్యంలో రైతులు రహదారి దిగ్బంధనం చేసి నిరసన తెలియజేశారు.అనంతరం మార్కెట్ యార్డ్ ఎంపిక శ్రేణి కార్యదర్శి విజయలక్ష్మి కి ఈనామ్ సిస్టంలో రద్దు చేసి ఓపెన్ యాక్షన్ సిస్టం ద్వారా రైతులకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సి.జాఫర్ మాట్లాడుతూ...జిల్లాలో చీని రైతులు ఈ నామ్ సిస్టం ద్వారా తమ పండ్లను దళారులు తీసుకొని అధిక ధరలతో ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్మడంతో తీవ్ర నష్టం వాటిల్లుతోందని వారు పేర్కొన్నారు. ఈ నామ్ సిస్టం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తరుణంలో దీనిని అమలు చేయకూడదని రైతులు ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని మార్కెట్ యార్డ్ ఎంపిక శ్రేణి కార్యదర్శి విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా రైతు సంఘం నాయకులు రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్,అధ్యక్షుడు ఆనంద్ జిల్లా నాయకులు శ్రీనివాస్, పెద్ద ఎత్తున చీనీ రైతులు పాల్గొన్నారు.

## మహిళ కడుపులో కణతి తొలగింపు..

హిందూపురం మేజర్ న్యూస్: పట్టణ పరిధిలోని మోతుకపల్లి గ్రామ నివాసి బి. కల్పన(31) అనే మహిళ గర్భ సంచిలో కణితి ఉన్నదని స్కానింగ్ రిపోర్టర్ ద్వారా తెలుసుకొన్న డాక్టర్ బాబా ఫక్రోద్దీన్ హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రి కాన్పుల వార్డులో చికిత్స నిమిత్తం చేర్చుకున్నారు.ఆ మహళకు సోమవారం మెడికల్ సూపరెండెంట్ డా.రోహిల్ కుమార్ ఆధ్వర్యంలో డా.బాబా ఫక్రొద్దిన్, డాక్టర్ లక్ష్మి రామ నాయక్ ఆపరేషన్ చేసి 3 కిలోల బరువు గల కణితిని తొలగించారు.ఆపరేషన్ విజయవంతమైంది.ఆఫరేషన్ సమయంలో స్టాఫ్ నర్సులు సునీత రాణి, సుమలత, యంయన్ ఓ నాగరాజు డాక్టర్ల బృందానికి సహకారం అందించారు. ఆపరేషన్ అనంతరం వ్యాధిగ్రస్తురాలైన మహిళ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. వైద్య బృందానికి తోటి వైద్యులు, పట్టణ ప్రజలు అభినందించారు.



## 33 సంవత్సరాల క్రితం కేసులో ముద్దాయి అరెస్టు

### – ఎస్సై రమేష్ బాబును అభినందించిన సీఐ

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని వేల మధ్య పంచాయతీ పుట్టప్ప కొట్టాలలో 1987లో జరిగిన కేసులో 16వ ముద్దాయిగా ఉన్న అంజనప్పను సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. 33 సంవత్సరాల క్రితం గ్రామంలో ఘర్షణ కేసు నమోద యిందని పేర్కొన్నారు. ఇందులో 17 మంది నిందితులు ఉండగా 16వ నిందితుడైన అంజనప్పను అరెస్ట్ చేయడం జరిగింద న్నారు. 1988వ సంవత్సరంలో చార్జ్ షీట్ వేయడం జరిగిం దని, ముద్దాయి హాజరు కాకపోవడంతో కేసును 1999లో ఎల్పీసీ గా మారిందన్నారు. నల్లమల సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో తాను సిబ్బందితో సమాచారం సేకరించి వైయస్సార్ జిల్లా పులివెందులలో ఉన్న ముద్దాయిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. 33 సంవత్సరాల క్రితం నమోదైన కేసులో ముద్దాయిని అరెస్టు చేయడంపై ఎస్సై రమేష్ బాబు, సిబ్బందిని సిఐ అభినందించారు.

## జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలను పూర్తిగా నిర్మూలించాలి : ఎస్పీ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా గట్టి భద్రత ఏర్పాట్లను చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సేబ్ అధికారులను కోరారు. సోమవారం శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి రత్నాను మర్యాదపూర్వకంగా కలిసిన సేబ్ అధికారులకు ఆమె దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న సెబ్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ ని ఛాంబర్ లో, జిల్లా సెబ్ ఏ.ఎస్ సుబ్రహ్మణ్యం ఆధ్వరంలో, ఎస్పీ ని కలిశారు. జిల్లాలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు,పనితీరు, వారి యొక్క విధులు గురించి ఎస్పీ ఆరా తీశారు. గాంజా, లిక్కర్, నాటు సారా, తదితర అసాంఘిక కార్యకలాపాల పై దృష్టి పెట్టి వాటిని పూర్తిగా నిర్మూలించే విధంగా గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా సరిహద్దులలో గట్టి భద్రత ఏర్పాట్లు చేసి గంజాయి, కర్ణాటక మద్యం, అక్రమ రవాణా చేయకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని సేబ్ అధికారులు పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర రూరల్, అమరాపురం, అగళి,
గుడిబండ



## ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో పనుల పరిశీలన

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం ఆర్ఎంఓ లు డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలత లు పరిశీ లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రి పరిధిలో జరుగుతున్న పనులపై భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటిం చాలని ఆదేశించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశిం చారు. ఈ సందర్భంగా ప్రారంభించిన పనులపై ప్రస్తుత ప్రణాళికలను వారు పరిశీలించారు. పనులను వేగవం తంగా పూర్తి చేసి రోగులకు అందుబాటులోకి సేవలను అందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ ఐడిసి ఇంజనీర్లు, ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఆవుల హరిప్రసా ద్ తదితరులు పాల్గొన్నారు.

## 7వ రోజుకు చేరిన న్యాయవాదుల రిలే దీక్ష

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని కోర్టు వద్ద న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారంతో ఏడవ రోజుకు చేరింది. న్యాయవాది రామస్వామి నాయుడు పై దాడి చేసిన వారిని పోలీసులు చర్యలు తీసుకోలేదని ఈ విషయం బాధాక రమని పలువురు వాపోయారు. కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగు తున్నాయని, ఈ సంఘటన జరిగి 25 రోజులు అవుతున్న ఎలాంటి చర్య తీసుకోకపోవడం బాధాకరమన్నారు. రిలే దీక్షలకు న్యాయవా దులు లింగాల లోకే శ్వర్ రెడ్డి, వెంకట్రామి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఇతర న్యాయ వాదులు మద్దతు పలికారు.




## సీజనల్ వ్యాధులపై స్పెషల్ డ్రైవ్..

నల్లమాడ, మేజర్ న్యూస్ :మండలంలోని రెడ్డిపల్లి రామాపురంలో ఉన్న ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులకు సీజనల్ వ్యాధులైనా మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా , దోమల ద్వారా వచ్చు వ్యాధుల గురించి దో మలు ఎలా ఎక్కడెక్క డ పెరుగుతాయి దోమలను పెరగకుండా చేయాలంటే ఏం జాగ్రత్తలు పాటించాలన్న దానిపై అవగాహన కల్పించారు.అదేవిధంగా దోమలు కుట్టకుం డా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలను, డయేరి యా వ్యాధులు రాకుం డా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి శుభ్రంగా చేతులు కడుక్కోవా లని, అదేవిధంగా ఆహార పదార్థాలు వేడిగా వేడిగా ఉన్నప్పుడే తినాలని ముఖ్యంగా చిన్నపిల్లలు ముట్టు కున్నప్పుడు ఆహార పదార్థాలు వండేట ప్పుడు ఆహార పదార్థాలు వడ్డీ చ్చే టప్పుడు చేతులు శుభ్రంగా కడుకోవాలని, పండ్లు, కూరగాయలు కోసేముందు కడిగి కో యాలని, వ్యక్తిగత పరిశు భ్రత గురించి తెలియజేయడం జరిగింది. వంటగ వంటగదిని హాస్టల్ దార్మెటీని పరిశీలించి తగిన సూచనలు చేయటం జరిగింది. కార్యక్రమంలో కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్ రామాంజనేయులు, రామచంద్ర, హెల్త్ ఎడ్యుకేటర్ మహబూబ్ బాషా, సూపర్వైజర్లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడి భార్య మృతి



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని బాసంవారి పల్లికి చెందిన వైసిపి నాయకు లు పెద్ద తిరుపాలు రెడ్డి భార్య సునందమ్మ (43) అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సోదరుడు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి డిఎన్ కేశవరెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణ, ఎంపీటీసీ శివారెడ్డి, నాయకులు మాధవరెడ్డి, గోవింద్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి , చిన్న తిరుపాలరెడ్డి, శంకర్ నాయక్, మల్లారెడ్డి, గోపాల్ నాయక్, కృపానంద, రాజశేఖర్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## స్మిత సబర్వాల్ వికలాంగులకు క్షమాపణ చెప్పాలి

### విహెచ్ పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న



కూడేరు, అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఐఎఎస్ అధికారి స్మిత సబర్వాల్ మాటలు చట్టాలను, కోర్టుల తీర్పులను తప్పు పట్టే విధంగా, వికలాంగుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నయని వీహెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దన్న మండిపడ్డారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ముంబైకి చెందిన ప్రముఖ అంకాలజిస్ట్ సురేష్ అద్వానీ, ఉత్తమ పార్ల మెంటీరియన్ అవార్డు పొందిన జైపాల్ రెడ్డి సివిల్స్ మొదటి ర్యాంకర్ హీర సింఘాల్, స్టిఫెన్ హాకింగ్ వీరందరూ వికలాంగులేనని వీరితోపాటు ఎంతోమంది వికలాంగులు ఒకొక్కరు ఒక్కొక్క నైపుణ్యంతో పట్టుదలతో ఉన్నతమైన పదవులు పొందడమే కాకుండ మీలాంటి ఐఎఎస్ ఐపీఎస్ లకు ఆదర్శంగ నిలిచారన్నారు. ఎంతో మంది వికలాంగులు ఏదో ఒక వాటిలో అద్భుతమైన నైపుణ్యం కలిగిన వారు ఉన్నారన్నారు. జాతీయ,రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు ప్రత్యేక చట్టాలు,రిజర్వేషన్లు కల్పిస్తున్న ఈరోజులలో మీరు ఉన్నతమైన ఐఎఎస్ పదవిలో ఉండి వికలాంగులను కించపరిచినట్లు మాట్లాడడం అటువంటి రిజర్వేషన్లు ఎందుకని అనడం ఇలాంటి వాఖ్యలు చేయడం సబబు కాదన్నారు. .స్మిత సబర్వాల్ ఐఎఎస్ అధికారిణి తాను మాట్లాడిన మాటలను వెనక్క తీసుకుని తక్షణమే వికలాంగుల సమాజానికి క్షమాపణ చెప్పలని లేకుంటే ఈ విషయాన్ని ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి కి ఫ్యాక్స్ ద్వారా తెలిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

## రషీద్ హత్యను జగన్ రాజకీయం చేస్తున్నారు

### - టీడీపీ నాయకుడు చెక్కా రమణమూర్తి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: వినుకొండలో వ్యక్తిగత కక్షతో జరిగిన హత్యను వైసీపీ అధ్యక్షుడు జగన్ రాజకీయ రంగు పులమడం శవ రాజకీయాలు చేయడం ఉనికి కోసమే అత్యా రాజకీయాలు చేయడం మానుకోవాలని టిడిపి సీనియర్ నాయకుడు చెక్క రమణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో మేధావులపైన టిడిపి కార్యకర్తల పైన దౌర్జన్యాలు, దాడులు, మానభంగాలు, హత్యలు ఊచకోతలు జరిగితే శాంతిభద్రతల గురించి ఐదు సంవత్సరాలలో ఏ ఒక్క రోజైనా సీఎం హోదాలో జగన్ మాట్లాడారా అని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నామన్నారు. ఇప్పుడు రషీద్ హత్యను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సిగ్గుచేటు అని మీ ఎమ్మెల్సీ దళితుని చంపి డోర్ డెలివరీ చేస్తే ఎందుకు నీవు ధర్నా చేయలేదు. సీఎం చంద్రబాబు ప్రభుత్వాన్ని నీ ఉనికి కోసం హత్య రాజకీయాలు చేయడం మాని అభివృద్ధికి సహకరించాలన్నారు.

## ఇంటి పట్టాల కోసం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన

### - తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయడానికి ప్రయత్నిస్తున్నారు.. సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్...



పుట్టపర్తి మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా పరిధిలోని బత్తలపల్లి మండలం లోకల మఠం భూములలో, కదిరి సమీపంలో పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. సోమవారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం మొదట సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య ఆధ్వర్యంలో వందల మంది పేదలు రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. బత్తలపల్లి మండల పరిధిలోని మఠం భూములలో అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యా యాదవ్ మాట్లాడుతూ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అధికారంలో ఉన్నప్పుడు భూముల గురించి ఎప్పుడూ మాట్లాడలేదని, రెండు రోజుల క్రితం మఠం భూములతో తమకు సంబంధం లేదని చెప్పడం సరైనది కాదన్నారు. దాదాపు వెయ్యి మంది పేదలతో ఇంటి పట్టాల కోసం గతంలో ఆందోళన చేస్తే స్పందించని మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి నేడు పట్టాలు ఇస్తే తమకు అభ్యంతరం లేదని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. అర్హులైన పేదలకు మఠం భూములలో ఇంటి స్థలాలు మంజూరు చేయాలని గుడిసెలు వేసి ఆందోళన చేస్తుంటే అధికారులు స్పందించడం లేదన్నారు. తప్పుడు రిజిస్ట్రేషన్లు, లింక్ డాక్యుమెంట్ తయారు చేయడానికి రెండు రోజులు క్రితం కొందరు రెండవసారి రిజిస్ట్రేషన్ కు ప్రయత్నం చేశారన్నారు. విషయం తెలుసుకున్న మా పార్టీ కార్యకర్తలు తప్పుడు రిజిస్ట్రేషన్ జరగకుండా ఆపారన్నారు. తప్పుడు రిజిస్ట్రేషన్ లో రద్దుచేసి గుడిసెలు వేసుకున్న పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని ఆందోళనకు దిగామన్నారు.

### ఓ.పి టికెట్‌పై ఆధార్ లింక్ ఓ.టీ.పిని రద్దు చేసి

## రోగులకు వైద్యం అందించాలి : సామ్రాట్ కే.బి.మధు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ని ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రిలో రోజు వేలాది మంది పేద ప్రజలు తమ ఆరోగ్యం మెరుగు పర్చుకోవడా నికి చికిత్స నిమిత్తం వస్తున్న రోగులకు ఓ.పి టికెట్ తీసుకోవడం లో అనేక కష్టాలకు గురి కావడమే కాకుండా ఆధార్ నంబర్ లింకుతో ఓ.టీ.పి తోసమయం వృతా చేస్తున్నారు ఈ సందర్భంగా ఓ.పి సమయం పూర్తి అయి డాక్టర్లు రౌండ్స్ కు వెళ్లి వార్డులో అడ్మిట్ లో ఉన్నరోగులకు వైద్యం చేయడానికి వెళ్లి పోతారు ఈ సమయంలో ఓ.పి విభాగం లో చికిత్స ఆలస్యమై రోగులకు వైద్యం అందాకా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నా రు ఈ సమయంలో రోగులు అత్యవసర చికిత్స విభాగంకు వెళ్లి తే అక్కడ పరిస్థితి వర్ణనాతీతం

అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన రోగులకు వైద్యం అందించడం లో నిర్లక్ష్యం చూపుతున్న సిబ్బంది పైన చర్యలు తీసుకోవాలని అనంతపు రం గవర్నమెంట్ హాస్పిటల్ లో ఒక వైపు ఓ. టీ. పి తో ఇబ్బందులు పడి ఆతరువాత వైద్యం విద్యంకోసం నా నాతంటాలు పడవలసి వున్నదని వెంటనే ఓ. టీ. పి ఆధార్ లింకు రద్దు పరచాలని సత్వరమే ఓ. టీ. పి టికెట్ అందజేసి సత్వరమే రోగులకు వైద్యం అందె విదంగా చూడాలని అదే విదంగా అత్యవసర చికిత్స విభాగంలో వైద్యం సేవలు అందించడానికి ఎక్కువ మంది డాక్టర్లను మరియు సిబ్బంది తో పాటు ఎం.ఎన్.ఓ లను ఉంచాలని ఎం.ఆర్.పి.యస్ ఆధ్వర్యంలో సూపర్నెంట్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అత్యవసరంగా వచ్చిన రోగులకు స్ట్రక్చర్ లేక ఎమర్జెన్సీ విభాగం నుండి సిటీ స్కాన్ కు గాని లేదా ఎక్సరే లకు గాని తీసుకెళ్లాలనుకుంటే చాలాసేపు వేచి ఉండాల్సి వస్తుంది, అలాగే వైద్యం కోసం వచ్చిన రోగులను స్టాంపు కోసమని సంతకాల కోసమని చీటికిమాటికి తిప్పుతున్నారు. అత్యవసరంగా యాక్సిడెంట్లు అయి గాయాలతో వచ్చిన రోగులను కనీసం డ్రెస్సింగ్ చేయడానికి కూడా తగిన సిబ్బంది ఆ విభాగంలో లేరు. ఎమర్జెన్సీగా వచ్చిన రోగులను సరైన సమయానికి వైద్యం అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. అలాగే ప్రధానంగా ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం ఎంతోమంది వస్తుంటారు అలాంటి చోట కనీస పరిశుభ్రత లేకుండా అలాగే దుర్వాసన వస్తున్న కూడా అ వార్డుని ఎప్పటి కప్పుడు శుభ్రంగా ఉంచడం లేదు. ఇవి అన్ని దృష్టిలో ఉంచుకొని ఎమర్జెన్సీ వార్డులో రోగుల వైద్యం కోసం బెడ్లు, అలాగే రోగులను తరలించడా నికి స్ట్రక్చర్లు వార్డ్ బాయ్స్ , అక్కడ సిబ్బందిని పెంచాలని అత్యవసరంలో వచ్చిన రోగులను సరైన సమయానికి చికిత్స అందించే విధంగా చూడాలని Mrps, Msp కమిటీ ద్వారా సర్వజన ఆసుపత్రి సూపరిం టెండెంట్ కి మెమోరాండం ఇచ్చి త్వరగా రోగులకి చికిత్స అందె విదంగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామ్రాట్ కే. బి. మధు మాదిగ యం.ఆర్. పి.యస్, యం.యస్.పి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, సీనియర్ నాయకులు నిషార్ అహమ్మద్ మహజన్, యం.ఆర్.పి.యస్.జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజి, సీనియర్ నాయకు లు రేకులకుంట వెంకటేష్, బి. కే.యస్, యం.ఆర్.పి.యస్ మండల అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### - ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్




హిందూపురం మేజర్ న్యూస్:- మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాల యం ఎదుట సోమవారం నాడు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిసెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన వర్కర్ల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఎక్స్గ్రేషియా చెల్లించాలని, 60 సంవత్సరాల దాటి ఉద్యోగం నుండి తొలగించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, కార్మికులపై పని భారం పెరుగుతున్నదని కార్మికుల సంఖ్యను పెంచి వర్కర్లను నియమించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్ సమస్యను పరిష్కరించి పెండింగ్లో ఉన్న హెల్త్ అలవెన్స్ చెల్లించాలని తదితర డిమాండ్ల వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వినతి పత్రం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి కి అందించడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కోశాధికారి బాబు,పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి, పట్టణ అధ్యక్షులు జబీవుల్లా, సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, పట్టణ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ముత్యాలప్ప, కార్యదర్శి సురేష్, కోశాధికారి ఈరప్ప, ఉపాధ్యక్షులు వెంకటేష్, సిద్దమ్మ, లక్ష్మీదేవి, లక్ష్మమ్మ, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ రిజిస్ట్రార్‌లకు ఆత్మీయ అభినందనలు

## రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జేఎన్టీయూ లో నూతనంగా భాద్యతలు చేపట్టిన వైస్ ఛాన్సలర్ హెచ్. సుదర్శన్ రావు రిజిస్టర్ ఎస్ కృష్ణయ్య కి రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తరఫున పరిపాలన భవన్ లో అభినందనలు తెలిపారు. రిజర్వేషన్ ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడాలని నష్టపోయినవారికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హెచ్ రామచంద్ర ఉపాధ్యక్షుడు వలిగొండ రామకృష్ణ రాయలసీమ అధ్యక్షుడు ఎండి నాగభూషణ జిల్లా గౌరవాధ్యక్షులు కోటి మల్లేశు నాయకులు వై కుల్లాయప్ప బోయ ఉమా శంకర్ పరుశురాము సాకే ఓబులేసు గోవర్ధన మహిళ నాయకురాలు పుష్పలత తదితర ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా పీర్ల ఉత్సవం

అమడగూరు, మేజర్ న్యూస్: మొహర్రం పండుగ వేడుకలలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక పీర్ల చావిడి వద్ద పీర్ల స్వాములను ఏర్పాటు చేశారు. ఏడు రోజుల పాటు గ్రామంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం రాత్రి ముజావర్లు ఇంటి వద్ద నుండి ఆనవాయితీగా దుత్తలను తీసుకొని, పూల సేరహారాలతో చావడి వద్దకు తీసు కొని వచ్చి సేరలను స్వాములకు సమర్పిం చారు. అనంతరం పీర్ల చావడి ఎదురుగా అగ్ని గుండం వద్ద పిల్లలు పెద్దలు పెద్ద, యువకులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున అల్లావ్ తొక్కుతూ సంబరాలు చేసుకున్నారు. భక్తులు గంధం, చక్కెర చదివిం పులు చదివించుకొని కోర్కెలు తీర్చుకున్నారు. పీర్ల స్వాములకు ముజా వర్లు అల్లాబక్షు ఖాన్, రఫీఖాన్, చాంద్ భాషా, బాబా ఖాన్, మహబూబ్ బాషా, ఇమ్రాన్ ఖాన్ లు ప్రత్యేక ఫాతెహాల్ నిర్వహించిన అనంతరం పీర్లను పురవీదుల్లో ఊరేగింపు నిర్వహించి మంగళవారం రాత్రికి కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# రస్తాపై అక్రమ భవన నిర్మాణాన్ని ఆపాలి

### - అశోక్ నగర్ కాలనీ వాసులు కలెక్టర్‌కు ఫిర్యాదు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రహదారిని ఆక్రమించి నిర్మిస్తున్న అక్రమ భవన నిర్మాణాన్ని ఆపివేయాలని అశోక్ నగర్ కాలనీ వాసులు సోమవారం జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. నగరంలోని స్థానిక అశోక్ నగర్ అమ్మవారి చెరువు వంకస్థలంలో డోర్ నెంబర్ 12-623 గల ఇంటి నిర్మాణ పనులు రస్తాను ఆక్రమించి కట్టడాలు చేపట్టడం వలన ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోనేల చూడాలని కోరారు. రస్తాను అక్రమించి నిర్మాణం చేపట్టడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందనీ వెంటనే సదరు స్థలాన్ని సర్వే చేయించి క్రమంగా నిర్మాణం చేపట్టేలా చూడాలని కలెక్టర్ నీ కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సాకే ఈశ్వరయ్య, పెద్దన్న, లక్ష్మి దేవి, రాజా, తిరుపాలు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో ప్రభుత్వ వసతి గృహాలు

# వసతి గృహాలను పరిశీలించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గంలో పలు ప్రభుత్వ వసతి గృహాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి.నిరుపేద విద్యార్థులు మంచి చదువులు చదువుకోవడానికి వసతి గృహాలు ఎర్పాటు చేయడం జరిగింది.అయితే అవన్ని అధ్వాన్న స్థితిలో వున్నా ఎవరు పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ నాయకులు మండిపడుతున్నారు. శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంను ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్య ప్రకాష్ పరిశీలించారు. విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకోవడం జరిగింది.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం కలిగి ఉండాల్సిన ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలలో తాగడానికి తాగునీరు లేని దుస్థితి ఎర్పడిందని తెలిపారు. తాగడానికి నీరు లేక ఫ్లోరైడ్ ఉప్పునీరు తాగుతున్నరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సరిగ్గా వాడుకోవడానికి పనికిరాని స్నానపు గదులు,టాయిలెట్స్ లతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు గంగాధర్, సాయి,టోనీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# దళితుల భూములను ఆక్రమించిన వారి నుంచి రక్షణ కల్పించాలి..

### - ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి...
### - జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుల ద్వారా కలెక్టర్ దృష్టికి..

కూడేరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కడదరగుంట గ్రామానికి చెందిన మాదిగ .కులానికి చెందినఆదిలక్ష్మి,రమేష్ ఉమ్మడి కుటుంబం దాదాపు 25 మంది ఉన్నారు. వీరి రక్తసంబంధితులకు చెందిన భూమిని తాతలు ఆస్తి సర్వేనెంబర్ 27, 10 ఎకరాల 99 సెంట్లు భూమిని అదే గ్రామానికి చెందిన కురువ సిద్ధప్ప వారసులైన రామాంజినాయులు లేట్ వీరి కుమారులు ఈశ్వరయ్య, నారాయణ కుమారుడు టీచర్ వెంకటేశులు తదితరులు ఆక్రమించుకొని అక్రమంగా దౌర్జన్యంగా దళితుల యొక్క భూమిని ఆన్లైన్లో ఎక్కిం చుకోవడం జరిగింది. ఈ భూమి కోసం గత 20 సంవత్సరాల నుంచి స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయం చుట్టూకోర్టులు చుట్టూ తిరుగుతున్నామని, వారు భూసాములుగా, వారికి అన్ని రకాలు గా మాట పలుకుబడి ఉన్నందువలన, మేము దళితులైనందువలన మాతో ఆర్థిక స్తోమత లేకుండా ఉన్నామని, తీవ్రమైన నిరాశ మిగిలింది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, సోమవారం అనంతపురం జిల్లా కలెక్టర్ కు ప్రజా పరిష్కారాల వేదికగా జిల్లాకలెక్టరేట్ ను బాధ్యుతలతో కలిసి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల. యల్లన్న వారి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకు పో వడం జరిగింది. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ దళితులకు చెందిన భూమిని అగ్రకులాల



పేరు మీద ఆన్లైన్ చేసిన గత ఎమ్మార్వో పై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఎస్సీల భూమిని దౌర్జన్యంగా ఆక్రమించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి. అరెస్టు చేయాలని. దళితులకు రక్షణ కల్పించాలని. కలెక్టర్ ను కోరడం జరిగిందిని తెలిపారు,వెంకటేశులు ప్రభుత్వ ఉద్యోగి అయిన ఎస్సీల భూమిని తమ పేరుపై ఆన్లైన్లో ఎక్కించుకోవడం జరిగిందిని, ఇతన్ని వెంటనే సస్పెండ్ చేసి ఉద్యోగం నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ లక్ష్మన్న. ఎస్సీ ఎస్టీ ఫోరం. మీనుగ రామాంజనేయులు. బాధిత కుటుంబ సభ్యులు, చిన్న సంగప్ప, కిష్టప్ప, రామ చంద్ర. వెంకటేశులు, రమేష్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్, అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును తీర్మానించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్, అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి తీర్మానించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన సత్యసాయి జిల్లా సాయి ఆరామం లో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త పోరిపేగు వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా కన్వీనర్ గా రామ్మోహన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఓబిలేసు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచన కూటమీ ప్రభుత్వంకు స్వాగతం పలుకు రాష్ట్రవ్యాప్తంగా హిందూపురం నుండి ఇచ్చాపురం వరకు రథయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మద్దిలేటి, గంగిశెట్టి, జిల్లా అధ్యక్షులు రామాంజనప్ప ,పెనుగొండ నరసింహుడు ,హెచ్ ఎస్ ముత్యాలు, కేశప్ప, నాగేష్ బాబు, సుధాకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై పారుతున్న నీరు

### - పట్టించుకోని అధికార యంత్రాంగం
### - జాడ కనిపించని శానిటరీలు సెక్రెటరీలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని షిరిడి నగర్ లో అత్యంత దుర్భరమైన పరిస్థితి నెలకొంది. ప్రతిరోజు ఉదయం సాయంత్రం రోడ్డుపై ఓ ప్రైవేటు ఆసుపత్రికి సంబంధించిన నీటిని రోడ్డుపై వేస్తున్నారు. సంబంధిత అధికార యంత్రాంగం పూర్తి నిద్రావస్థలో ఉండడం ఆయా సచివాలయాల పరిధిలో సానిటరీ సెక్రటరీలు పూర్తిగా తమ విధులలో నిర్లక్ష్యం చేస్తుండడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని షిరిడి నగర్ లో ప్రధాన రహదారికి లింక్ రోడ్డుగా ఉన్న ప్రాంతంలో ఓ ప్రముఖ పాఠశాల మరోవైపు రెండు ప్రధాన ఆసుపత్రులు ఉన్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఆ ప్రాంతంలో ప్రధాన రహదారికి సమీపంలో ఉన్న ఓ ఆసుపత్రి ప్రతి రోజు ఉదయం సాయంత్రం తన ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించే పారిశుద్ధ్య పనులకు సంబంధించిన నీటిని రోడ్డుపై వేస్తున్నారు. దీంతో అక్కడ నిత్యం విద్యార్థులు ఆసుపత్రికి వచ్చే రోగులు వారి సహాయకుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. వాటిని నిలువరించాల్సిన అధికార యంత్రాంగం, నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బంది కనీసం ఆ వైపు కూడా చూడకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారంటూ పెద్ద ఎత్తున విమర్శలు



వినిపిస్తున్నాయి. తమ ఆసుపత్రి పరిధిలో చేసే పారిశుద్ధ్య పనులకు సంబంధించి నీటిని రోడ్డుపై వేయడం ఏంటని అక్కడి ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికార యంత్రాంగం, శానిటరీ సెక్రటరీలు తగిన చొరవ చూపి తమ నిద్రావస్థలో ఉన్న విధులను విస్మరించి ప్రజలకు తోడ్పాటు అందించాలని కోరుతున్నారు.



# రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఈ ఫోటో లోని గుర్తు తెలియని మగ వ్యక్తి వయసు సుమారు 40-45 సంవత్సరాలు గల వ్యక్తి ,, నిలం కలర్ టీ షర్ట్, నీలం తెలుపు రంగు లుంగీ, ధరించి, ఉండిన వ్యక్తి తేదీ 21.07.2024 న అర్ధ రాత్రి సుమారు 23.00 గంటలకు మునుపు అనంతపురం రైల్వే స్టేషన్ లో ప్లాట్ ఫాం 2 సమీపంలో ట్రాక్ దాటుతుండగా రైలు డీ కొనడం వలన శరీరము నుజ్జు నుజ్జు అయి మరణించినట్లుగా కనబడుతున్నది, ఇతని శరీరం గుర్తు పట్టడానికి వీలు కాని విధంగా నుజ్జు నుజ్జు ఐనది వున్నది ఇతడు



ధరించిన చెప్పులు ఉన్నవి, ఊరు పేరు తెలియదు, ఇతని దగ్గర ఎటువంటి ఆధారాలు లేవు. గుర్తుపట్టిన వారు అనంతపురం ఎస్ఐ 8500238200 నంబరుకు తెలుపగలరు.